# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 11, నవంబర్ 2023 16 పేజీలు


## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి



2లో...

## బిజెపికి రేపు ఆ మూడు

# సీట్లు కూడా రావు



16 లో..

రెండు చోట్ల ఈటల గల్లంతే

సర్వేలన్ని కౌశిక్ గెలుపు ఖాయం అంటున్నాయి..

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు కొద్ది రోజుల్లో జరుగబోతున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో దేశవ్యాప్తంగా అన్ని సర్వేలు బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలలో గెలువబోతుందన్నారు. అంతేగాక కేసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోవసారి బాధ్యతలు చేపట్టబోతున్నాడని, అన్ని సర్వే సంస్థలు తెగేసి చెబుతుంటే.. ప్రతిపక్ష పార్టీలకు దిమ్మ తిరిగిపోతున్నదని, రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపికి ఉన్న ఆ మూడు అసెంబ్లీ స్థానాలలో ఓడిపోతున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జోస్యం చెప్పారు.



2వపేజీలో...

## సిరిసిల్లలో
## సామంత రాజుల పాలన సాగుతోంది

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 10, ప్రభాతవార్త:** కేసిఆర్ పాలనలో కొడుకు షాడో సిఎం అయితే సిరిసిల్లలో సామంత రాజుల పాలన సాగుతోందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం సిరిసిల్లలో ఆయన మాట్లాడుతూ మండలానికి ఇద్దరు, ముగ్గురు సామంత రాజులను పెట్టి నియోజకవర్గాన్ని దోచుకుంటున్నాడని ఆరోపించారు. పోలీసులు సైతం ప్రశ్నించే బిజెపి నాయకులపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారని తెలిపారు. పోలీసులు బిజెపి నాయకులు, కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తే సిరిసిల్లకు వచ్చి ఇక్కడే కూర్చుంటానని హెచ్చరించారు. సిరిసిల్ల సెస్ ఎన్నికల్లో దమ్ము చూపిన కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అంటూ బిజెపి ప్రజల గుండెల్లో ఉందన్నారు.

## చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ



16లో...

### విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా
## పకడ్బంధీగా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాలకు వచ్చే విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ఉపాధ్యాయులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ధర్మారం మండలంలోని కొత్తూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, కిచెన్ గార్డెన్‌లో మొక్కలు నాటి, పాఠశాల పని తీరుపై ఉపాధ్యాయులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.



2వ పేజీలో...

# సిరిసిల్లలో సామంత రాజుల పాలన సాగుతోంది

మొదటి పేజి తురువాయి..

అభివృద్ధి చేశానని చెబుతున్న కెటిఆర్ ఇక్కడ పట్టుమని పది చినుకులు పడితే సిరిసిల్ల మునిగిపోతుందని విమర్శించారు. సిరిసిల్ల కొత్త చెరువును ఆధునీకరణ పేరిట సగం వరకు పూడ్చి వేసి శాంతినగర్, శ్రీనగర్ కాలనీ, అనంతనగర్‌లు వరదలో ముంచుతున్నడని మండిపడ్డారు. సిరిసిల్లలో రాణి రుద్రమను చూస్తే కెటిఆర్‌కు వణుకు పుడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి రాణి రుద్రమ, జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు సుముచిత స్థానం

### మైనార్టీలకు జగిత్యాల పట్టణంలో 900 డబుల్‌బెడ్‌రూం ఇండ్లిచ్చినం
### మైనార్టీ గురుకులాలు పెట్టి నాణ్యమైన విద్యనందిస్తున్నాం
### తెలంగాణలో హిందూ ముస్లింలది గంగజమున తెహజీబ్
### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు సముచిత స్థానం కల్పించిందని తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ముస్లిం,మైనార్టీలకు రూ.12 వేల కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో బిఆర్ఎస్ నాయకులు,నిర్వహించిన ర్యాలీలో ముస్లింలు,ముస్లిం మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని,కాని కాంగ్రెస్ నాయకులు పార్టీపై విష ప్రచారం చేస్తున్నారన్నారు.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రెస్మీట్ పెట్టి రాష్ట్రంలో మైనార్టీలకు బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కోట్లు బడ్జెట్‌లో పెట్టారో లెక్కలు చూపారని,ఎంఐఎం అధినేత అసదుద్దీన్ సైతం బిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి చేస్తున్న కృషిని కొనియాడారని అక్బరుద్దీన్ అసెంబ్లీలో లెక్కలతో సహా వివరించారన్నారు.నియోజకవర్గంలో అప్పటి ఎంపి కవిత,రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఒప్పించి తెలంగాణ రాష్ట్రంలోనే



అత్యధికంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయించారని,వీటి నిర్మాణం పూర్తి కావడంతో 4500 ఇండ్లలో 900 ఇండ్లు అందించి వారికి సముచిత స్థానం కల్పించామన్నారు.గతంలోని కాంగ్రెస్ పార్టీ హాయంలో 2008 నుండి 2014 వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ముందడుగ వేయలేదని,కానీ అప్పటి ప్రభుత్వం లబ్దిదారులకి అప్పులు అంటగట్టగా,మద్దతు ఇవ్వాలన్నారు.నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశామన్నారు.వెంట సీనియర్ నాయకులు అమీన్‌భాయ్,కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మామ,మైనార్టీ అధ్యక్షులు,అబ్దుల్ ఖాదర్,ముజాహిద్,రియాజ్‌ఖాన్ ఉన్నారు.

# బిజెపి అభ్యర్థి భోగ శ్రావణి ఇంటింటా ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలోని స్థానిక 14,15,16వ వార్డుల్లో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి.కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్,అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్,కిషన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ముద్దం రాము,మహిళా మోర్చా నాయకురాలు,బిజెపి నాయకులు పురెళ్ల ప్రశాంత్, రాధాకిషన్,ఎర్రోజు అశోక్, ముద్దం గంగారెడ్డి, జాజర్ల రాజు, దొగ్గిలి విజయ్, మిరిపిత్తుల మధు, సంతోష్, పిల్లి బాబు, ప్రకాష్,పెద్ద ఎత్తున మహిళలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా మెడలో నుండి పుస్తెలతాడు చోరీ

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలో నుండి గుర్తు తెలియని దుండగులు పుస్తెలతాడు ఎత్తుకెళ్ళడానికి ప్రయత్నించారు. బాధితురాలు ఒజ్జల నరసమ్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తోట్ల వాడకు చెందిన నరసవ్వ రాత్రి వేళలో పిండి గిర్ని వద్దకు వెళ్లి పిండి పట్టించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా గుడి వెనుక గల సందులో గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆమె మెడలో నుండి పుస్తెలతాడు దొంగిలించే సమయంలో పుస్తెలతాడు కింద పడింది. భయంతో నర్సమ్మ కేకలు వేయడంతో దుండగులు పారిపోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే ఎస్సై దత్తాద్రి సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలు నుండి వివరాలు తెలుసుకొని సంఘటన గురించి సిసి కెమెరాల పుటేజ్‌లను పరిశీలించారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ అమరవీరుడు 11వ వార్డుకి చెందిన చిర్ర జీవన్‌రెడ్డి తండ్రి గంగారాం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అనంతరం జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన ఐలాపూర్ శ్రీధర్ తల్లి సువర్ణ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన సల్లూరి సాయన్న గౌడ్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, మాజీ మంత్రి జగిత్యాల ఎన్నికల ఇంచార్జీ రాజేశంగౌడ్.



### విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా
# పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

మొదటి పేజి తురువాయి..

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా బోధన చేపట్టాలని, ప్రతి ఉపాధ్యాయుడు బోధించాల్సిన పాఠ్యాంశాలపై వార్షిక ప్రణాళిక, నెలవారి ప్రణాళిక తయారు చేసుకొని టిఎల్ఎం ప్రకారం కట్టుదిట్టంగా బోధన చేయాలని అన్నారు. విద్యార్థులకు వినూత్న రీతిలో బోధన చేస్తూ వారికి పాఠ్యాంశంలోని సారంశం అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ జయశీల, మండల విద్యా శాఖ అధికారి ఛాయాదేవి, ప్రధానోపాధ్యాయులు కె.సత్యం, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం నామినేషన్‌ల స్వీకరణకు చివరిరోజు కావడంతో మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శుక్రవారం వచ్చిన నామినేషన్ వివరాలు, వాటితో దాఖలు చేసిన పత్రాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారులు వచ్చిన నామినేషన్‌లను పరిశీలించి, నామినేషన్‌ల స్వీకరణ అనంతరం నిర్వర్తించాల్సిన పనులను శుక్రవారమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు లక్ష్మీకిరణ్, మహేశ్వర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడంలో భరోసా కల్పించాలి

**- ఎన్నికల పరిశీలికురాలు వినిత సాహు**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** ఈ నెల 30న జరిగే అసెబ్లీ ఎన్నికలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వేయడంలో పటిష్ట బందోబస్తుతో భరోసా కల్పించాలని ఎన్నికల పరిశీలకురాలు వినిత సాహు కేంద్ర బలగాలకు అదేశించారు. శుక్రవారం వేమలువాడ సిరిసిల్లలో కేంద్ర బలగాల బిఎస్ఎఫ్ సిబ్బంది చెక్పోస్ట్ చెకింగ్,ఫ్లాగ్ మార్చ్ ఈవీఎం వివిప్యాడ్ స్ట్రాంగ్ రూం బందోబస్తు తో ఎన్నికల పరిశీలికురాలు వినిత సాహు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30న ప్రశాంత వాతవరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబందించిన అన్ని విధులలో కేంద్ర బలగాలు స్థానిక పోలీస్ అధికారులు,సిబ్బంది కలిసి ఎన్నికలు ముందు పోలీంగ్ రోజు ఎన్నికల తరువాత ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా ఓటర్లు భయాందోళనలను అవకాశం లేకుండా తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వేయడంలో భరోసా కల్పిచండంలో భాగంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.కేంద్ర బలగాలతో అన్ని గ్రామలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఎన్నికల పరిశీలకురాలుకు వివరించారు. ఈ సమావేశంలో బిఎస్ఎఫ్ కమాండెంట్, ఆర్ఎన్ బాటి డిఎస్పి ఉదయ్ రెడ్డి, నాగేంద్ర చారి, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# హుజురాబాద్ ను పివి జిల్లాగా ప్రకటించాలి



బోనాల శ్యాంసుందర్

**శంకరపట్నం, ప్రభాత వార్త:** హుజురాబాద్ ను పివి జిల్లాగా ప్రకటించాలని జిల్లా సాధన సమితి శంకరపట్నం మండల కమిటి కన్వీనర్ బోనాల శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలతో పాటు 14 మండలాలను కలిపి జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్‌లో రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న హుజురాబాద్ పట్టణంలో అన్నిశాఖల డివిజన్ కార్యాలయాలు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్, సబ్ కోర్టు, జూనియర్ సివిల్ సబ్ జడ్జీ కోర్టు, ఫస్ట్ ఆడిషనల్ మున్సిఫ్ కోర్టు, సెకండ్ అడిషనల్ కోర్టులు ఇక్కడపనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఇక్కడ ఉన్నాయన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల నుండి జిల్లా కేంద్రం కరీంనగర్ వరకు దాదాపు 70 కిలోమీటర్లు ఉందని, హుజురాబాద్ జిల్లాగా ఏర్పాటు చేస్తే హుజురాబాద్ పరిసర ప్రాంతాలకు సౌలభ్యంగా ఉంటుందని ఆయన సూచించారు. జిల్లా సాధన సమితి శంకరపట్నం మండల వ్యవస్థాపక కన్వీనర్ కొరిమి వెంకటస్వామి మాట్లాడుతూ.... అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో హుజురాబాద్ జిల్లా అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా సాధన సమితి జిల్లా నాయకుడు ఎండి. ఆరిఫ్ మాట్లాడుతూ... జిల్లాకు కావాల్సిన అన్ని సౌకర్యాలు హుజురాబాద్ కు ఉన్న కూడా జిల్లాగా ఎందుకు ప్రకటించకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపు వీరమల్లు, మహమ్మద్ హుస్సేన్, మంకయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కు తరలివెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శంకరపట్నం, ప్రభాత వార్త:** మండల పరిధిలోని కేశవపట్నం, అంబాల్‌పూర్, వంకాయగూడెం, గద్దపాక, తాడికల్, కొత్తగట్టు, మక్త, ముత్తారం, పలు గ్రామాల పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు నియోజకవర్గంలో శుక్రవారం నామినేషన్ సందర్భంగా మండల కేంద్రం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీతో వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పుగంటి మధుకర్, మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, మైనార్టీ సెల్ అధ్యక్షులు జాంగిర్, మండల యూత్ అధ్యక్షులు ఇస్సాముద్దీన్, నాయకులు గొల్లెన తిరుపతి, మొలుగూరి సదానందం, పాశం, స్కైలాబ్ రెడ్డి, తుమ్మేటి రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేట గ్రామం నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన పొన్నం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామం నుండి బీజేపీ పార్టీతో బాటుగా ఇతర పార్టీల నుండి, ఇతర గ్రామాల నుండి వివిధ మండల స్థాయి, గ్రామస్థాయి పార్టీల హోదాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు దాదాపు 150 మంది హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నవాబుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్న ప్రజలందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటామని చెప్పారు. గత పాలకుల పాలనతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు విసుగు చెందారని, మార్పు కోరుకుంటున్నారని, మీ నమ్మకాన్ని వమ్ము చేసుకోనని, ఒక్కసారి అవకాశం ఇచ్చి చూస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పొన్నం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వాళ్ళలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ, సోషల్‌మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్, వార్డు సభ్యులు కోరెపు పుష్ప, మాజీ వార్డు సభ్యులు బోయిని ఎల్లయ్య, ముదిరాజ్ సంఘ సోసైటీ డైరెక్టర్ గూళ్ళ రవి, బీజేపీ సభ్యులు గూల్ల మల్లేశం, గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర భద్రయ్య, బుర్ర సంపత్, ట్రాక్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బొల్లి తిరుపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీన్‌కుమార్, బోయిని వేణుగోపాల్, ఠాగూర్, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, కొక్కిస శ్రీనివాస్, కూతురు రవీందర్‌రెడ్డి, కాంతాల మహిపాల్‌రెడ్డి, కంది నాగరాజు, పూదరి వేణుగోపాల్, మాడ శ్రీనివాస్, పుల్లూరి రాజు, దొడ్ల రమణారెడ్డి, చాడ మహిపాల్‌రెడ్డి, సంది రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలను ఖండిస్తున్నాం

### ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రాజయ్య

**సైదాపూర్, ప్రభాత వార్త:** ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యక్తిగత విమర్శలను ఖండిస్తున్నాం అని ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు సోమారం రాజయ్య పేర్కొన్నారు. సైదాపూర్ మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఎమ్మెల్యే సతీష్ కుమార్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి చేసిన అభివృద్ధి పనులు అంతా ఇంత కాదని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగిందని, లబ్ధి పొందని కుటుంబం ఉందా అని ప్రశ్నించారు. కేవలం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 50 పడకల ఆసుపత్రితో పాటు డబుల్ బెడ్ రూమ్, సమీకృత రెవెన్యూ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఏసిపి కార్యాలయం, స్టేడియం, మహాత్మ జ్యోతిరావు పూలే, గురుకుల పాఠశాలతో పాటు ఎస్‌సి, ఎస్‌టి, గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి వాటితో పాటు గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగాణాలు, సిసి రోడ్లు, నిరుపేద విద్యార్థులకు హస్టల్ వసతులు కల్పించి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి మధ్యాహ్నా భోజనం ఏర్పాటు చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగాలుగా తీర్చిదిద్దాలని వారి సొంత నిధులతో పనిచేస్తున్న నిబద్ధత గల వ్యక్తి అని అన్నారు. మీరు వేసిన నామినేషన్ కార్యాలయం గత నెలలో ప్రారంభించినప్పుడు అది హుస్నాబాద్ లో అత్యధిక నిధులతో నిర్మించి తెలంగాణ రాష్ట్రంలోనే నిజాయితీ గల శాసనసభ్యుడిగా గుర్తింపు ఉన్న సతీష్ కుమార్ ను తీవ్రమైన పదజాలంతో స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేయలేదని ఆనడం సరైంది కాదని అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రావుల శ్రీధర్ రెడ్డి, సర్పంచులు కాయిత రాములు, అబిడి పద్మా రవీందర్ రెడ్డి, మ్యాకల శీరిష ముకుంద రెడ్డి, సీనియర్ నాయకులు అనకొని వీరన్న గౌడ్, రవీందర్ గౌడ్, బత్తుల లక్ష్మినారాయణ, పోల్ ప్రవీణ్, గ్రామశాఖ అధ్యక్షులు పూసల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కోరుట్ల, ప్రభాతవార్త** పట్టణంలోని కల్లూర్ రోడ్‌లో గల సబ్ స్టేషన్‌లో చేపడుతున్న మరమ్మత్తులో పట్టణంలో భాగంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నాం 1గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విద్యుత్ అంతరాయానికి పట్టణంలోని ప్రజలు సహకరించాలని కోరారు.

## నాటుసారా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు

### మడచార తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా ప్రొహిబిషన్ అడ్ ఎక్సైజ్ అధికారి,పి.శ్రీధర్,ఆధ్వర్యంలో జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాయికల్ మండలంలోని కుర్మపల్లి గ్రామ శివారులో నాటుసారా రవాణాచేస్తున్న వ్యక్తిని పట్టుకొని అతని దగ్గర 15 లీటర్ల నాటుసారాను ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొన్నారు.తదుపరి ఆ వ్యక్తిని విచారించి అతను నాటుసారా తయారుచేసే కర్మపల్లి,సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలోని ప్రదేశానికి వెళ్లి (20) కెజిల పటికను,(50) కెజిల బెల్లాన్ని సీజ్ చేసి (800) లీటర్ల బెల్లం పానకంను అక్కడే ధ్వంసం చేశారు.ఈ తనిఖీల్లో జగిత్యాల ఎక్సైజ్ సిఐ యస్.ప్రభాకర్‌రెడ్డి,యస్ఐ రవి,సిబ్బంది రమేష్, భీరయ్య, సంతోష్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన నాటుసారాని తయారు చేసిన, రవాణా చేసిన అమ్మినా అలాగే నాటుసారా తయారికీ వాడే బెల్లం, పటికలను కల్గివున్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా రహస్యంగా మద్యంను నిల్వ ఉంచిన సమాచారం ఇవ్వాలని సూచించారు.

## రేషన్ కార్డు కలిగిన వారందరికి ఐదు లక్షల భీమా

### కాంగ్రెస్ కి ఓటేస్తే కారు చీకట్లే... బిజెపికి ఓటేస్తే పదేండ్లు వెనక్కే

### చొప్పదండి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవి శంకర్

**మల్యాల, ప్రభాత వార్త:** కాంగ్రెస్, బిజెపి లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక పోతున్నాయని ఈసారి ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పి బిఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టాలని చొప్పదండి సిట్టింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మల్యాల మండలం నూకపల్లి, రామన్నపేట, మద్దుట్ల, గొల్లపల్లి గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దుట్ల గ్రామంలో రైతు పరస్పర సహాయక సహకార సంఘం తరపున రైతులందరూ సంపూర్ణ మద్ధతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానించి రవి శంకర్ కి పత్రాన్ని అందజేశారు. అనంతరం చొప్పదండి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవి శంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ కు ఓటేస్తే కారు చీకట్లేనని, కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో కళ్యాణ లక్ష్మి ఎందుకు అమలు చేయడం లేదని, 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు ఎందుకు అమలు చేయడం లేదని ఇందుకు వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో టిఆర్‌ఎస్ అధినేత ప్రకటించిన మేనిఫెస్టోలో అనుగుణంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే అంశాలను అమలు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించినట్లు రవి శంకర్ పేర్కొన్నారు. అందరికి అందుబాటులో ఉంటున్నారు తనకు ఈసారి మళ్ళీ అవకాశం కల్పించి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, సాగర్ రావు, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.



# బీజేపీ జీరో కమీషన్.. నో కరప్షన్...

## 140కోట్ల దేశ ప్రజలే ప్రధానికి కుటుంబం.. నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ అరవింద్

**కోరుట్ల, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ చేసే అభివృద్ధి పనుల్లో కమీషన్ తీసుకోకుండా, ఎలాంటి అవినీతికి పాల్పడకుండా పనిచేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. పట్టణంలో కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా ఎంపీ, కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి ధర్మపురి అరవింద్ తన భార్య ప్రియాంకతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు కార్యకర్తలతో ర్యాలీగా వచ్చారు. అరవింద్ నామినేషన్ వేసేందుకు స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ హెలిప్యాడ్ ద్వారా స్థానిక అయిలాపూర్ రోడ్‌లో చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, ఎంపీ ధర్మపురి అరవింద్‌లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం జీరో కమీషన్.. నో కరప్షన్‌తో పనిచేస్తుందన్నారు. ప్రధానమంత్రి మోదీకి 140కోట్ల ప్రజలే తన కుటుంబ సభ్యులని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాటల్లోనే తెలంగాణ ఉందని.. కానీ తెలంగాణ దోపిడి తెలంగాణగా మార్చి దోచుకున్నారన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, గల్ఫ్ పాలసీ ఏర్పాటు చేసి వారి సహకారం అందిస్తామన్నారు. ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు తెస్తానని చెప్పారని, ఇచ్చిన హామీ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చాడన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీని తెరుపిస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉందని, ఎమ్మెల్యేగా గెలువగానే వాటిని పరిష్కరిస్తామన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి, వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. గల్ఫ్‌లో మృతి చెందిన వారికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు కట్టిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ 33వ వార్డు కౌన్సిలర్ రుద్ర సుజాతశ్రీనివాస్ ఎంపీ ధర్మపరి అరవింద్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా వారికి, పట్టణానికి చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థులు అన్నపూర్ణమ్మ, బోగ శ్రావణితో పాటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నన్ను గెలిపిస్తే మంథని ప్రజల కష్టాలు తీరుస్తా

### స్వతంత్ర అభ్యర్థి నాగినేని జగదీశ్వర్ రావు

**ముత్తారం, ప్రభాతవార్త.**

మంథని నియోజక వర్గ ప్రజలు నన్ను గెలిపిస్తే కష్టాలు తీరుస్తానని స్వతంత్ర అభ్యర్థి నాగినేని జగదీశ్వర్ రావు అన్నారు. ముత్తారం మండల కేంద్రానికి చెందిన నాగినేని జగదీశ్వర్ రావు మంథని నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థిగా రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. వికలాంగుల సమస్యల కోసం స్థానిక సంస్థల నుంచి చట్ట సభల వరకు 5శాతం రిజేర్వషన్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని కులాల్లో 16శాతం వికలాంగ ఓటర్లు ఉన్నారని, మహిళా బిల్లును ఏ విధంగానైతే ప్రవేశ పెట్టారో వికలాంగుల రిజర్వేషన్ బిల్లును కూడా అమలయ్యే విధంగా అసెంబ్లీలో తీర్మాణం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. మంథని నియోజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని, మంథని నియోజక వర్గానికి సంబంధించి వ్యవసాయ కుటుంబాలకు వ్యవసాయ పరిశోధన క్షేత్రాలు ఏర్పాటు చేసి రైతుల కష్టాలు తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నీరటి రాజేంద్ర ప్రసాద్, ఇనుముల స్మామ్రాట్, భూషణవేణ రాజ్‌కుమార్, మీనుగు రవి, సాగర్, ఇనుముల వంశీ తదితరులున్నారు.







## రామగుండంలో 31 మంది అభ్యర్థులు, 51 నామినేషన్లు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం నియోజక వర్గంలో ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు 31 మంది 51 నామినేషన్లు వేసినట్లు రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ తెలిపారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపితోపాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 10వ తేదీ శుక్రవారంతో నామినేషన్ల ఘట్టం ముగిసింది. 11న నామినేషన్ల పరిశీలన, ఆ తరువాత అభ్యర్థుల నామినేషన్ల ఉప సంహరణ రెండు రోజుల పాటు ఉంటుంది. తుది జాబితా 15వ తేదీన ప్రకటిస్తారని తెలిపారు.

## విద్యార్థుల్లోని సృజానాత్మకతను వెలికితీయడంలో కృష్ణవేణి పాఠశాల ముందుటుంది

### ఎంఈఓ పల్లెపాటి సంపత్ రావు

**రామగిరి-ప్రభాతవార్త**

రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో ఎస్ఎల్‌సి కార్యక్రమాన్ని స్థానిక సాయిరాం గార్డెన్స్ వేదికగా నిర్వహించారు. కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాద్యాయుడు బర్ల శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగిరి విద్యాదికారి పల్లెపాటి సంపత్ రావు, లీడ్ అకాడమిక్ మేనేజర్ ఐశ్వర్య పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజానాత్మకతను వెలికితీసేందుకు కృష్ణవేణి పాఠశాల ముందువరుసలో ఉంటుందని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయని, వీటిని తయారు చేయడంలో ఉపాద్యాయునిల పాత్ర ఎంతవుందో అంతకంటే విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర ఎక్కువ ఉందని ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి పేరేంట్స్ సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్‌రెడ్డి మరియు ఉపాద్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## స్వచ్ఛ దివాలి.. శుభ్ దివాలి...




**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి.. శుభ్ దివాలి... కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపాల్ ఆవరణలో గత జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమీషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ దీపావళి రోజు ప్రకృతికి హాని కలగకుండా ఉండే విధంగా మట్టిపాత్రలోనే దీపాలు వెలుగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా

### బోయినిపల్లి వినోద్‌కుమార్



**కథలాపూర్, ప్రభాతవార్త**

కేసీఆర్ కల్పిస్తున్న బీమా ప్రతి ఇంటికి ధీమాగా ఉందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటి గడపగడపకు తిరుగుతూ బూత్ కమిటీ అధ్యక్షుడు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, కేసీఆర్ మానిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సౌజన్యగంగాధర్, రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్‌ల గడువు

### మొత్తం 50నామినేషన్‌ల దాఖలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొత్తం 50 నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారి రాజేశ్వర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి జువ్వాడి నర్సింగరావు, బీజేపీ నుండి ధర్మపురి అరవింద్‌లతో పాటూ పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు అయినట్లు వివరించారు.



# మీకు సేవ చేసేందుకే మీ ముందుకు వచ్చిన

మీ అందరి సహకారం ఉండాలి.. ఆదరించి....ఆశీర్వదించండి

ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ బావోజిపెల్లి,గొల్లపల్లిలో ఇంటింటా జీవన్‌రెడ్డి ప్రచారం

మా ఓటు మీకేనంటూ మద్దతు తెలిపిన ప్రజలు

స్వయం ఉపాధి పథకాల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తాం

ఇంటింటా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి అనుబంధ గ్రామం బావోజిపల్లితో పాటు గొల్లపల్లి గ్రామంలో జగిత్యాల నియోజకవర్గం అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు, మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్‌తో కలిసి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బావోజిపల్లిలో 100 మంది కాంగ్రెస్‌పార్టీలో చేరగా, కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బుడిగజంగాలు కాలనీలో మౌలిక వసతులు సౌకర్యాలు తాగునీరు సౌకర్యం కోసం బోర్లు వేయించిన బావులు తవ్వించిన రోడ్లు వేయించిన పాఠశాల ఏర్పాటు చేశామని జీవన్‌రెడ్డి గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా మెరుగైన పాలన, ఉద్యోగాలు, లభిస్తాయని పోరాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ పాలనలో ఉద్యమ ఆకాంక్షలు నిర్వీర్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో రేషన్‌కార్డు మీద తొమ్మిది రకాలు నిత్యావసర సరుకులు అందించామని గుర్తు చేశారు.కెసిఆర్ ఇప్పుడు 2014 తర్వాత పిఎఫ్ ఉన్న వారికి బిడిల పెన్షన్ ఇస్తా అంటున్నాడు.ఇన్నేళ్లు ఎందుకు ఇవ్వలేదు.ఎవరు అడ్డుకున్నరో చెప్పాలన్నారు.పదేళ్లలో ఒక్క ఇల్లు అయినా కట్టారా బిడిల పెన్షన్ బిడిలు అందరికీ ఇవ్వడం లేదు.తెలంగాణ వచ్చినంక ఎన్ని ఇండ్లు కట్టింద్రు బిఆర్ఎస్‌కు ఎందుకు ఓటెయ్యాలని నిలదీశారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్‌పార్టీ మాత్రమే కాంగ్రెస్ ఆదరించి ఓటు వేసి గెలిపించాలని జీవన్‌రెడ్డి అభ్యర్థించారు.

# జగిత్యాల వార్త

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో

చైతన్య టెక్నో విద్యార్థుల ప్రతిభ



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
ఈనెల 4,5 తేదిలలో హైదరాబాద్‌లో జరిగిన ఐదర రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో చైతన్య టెక్నో పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులైన కె.శ్రీనైనా,వి.అక్షరలోని ఆ పోటీలలలో గెలుపొంది జగిత్యాల జిల్లాను రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలబెట్టారు.ఆ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ అయిన టి.సచిన్ ,డీన్ మురళికృష్ణ,ఇంచార్జి వంశీకృష్ణ,పాఠశాల పిటి లైన వంశీ కిషోర్,అజయ్,అభినందించారు.

## మద్దతు ఇవ్వండి కాంగ్రెస్‌ను గెలిపించండి

పట్టణంలో మసీదుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి ప్రచారం.. ముస్లింలతో కలిసి హరిస్ రుచి చూసిన జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణంలోని మసీద్‌ల వద్ద శుక్రవారం కాంగ్రెస్ మైనార్టీ నాయకులతో కలిసి జీవన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్‌పార్టీ ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించి,అభివృద్ధి కోసం పాటు పడుతోంది.ఆది నుండి కాంగ్రెస్ ముస్లింల పక్షపాతి అని గుర్తు చేశారు.ఇల్లులేని నిరుపేద ముస్లింలకు ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్‌పార్టీతోనే ముస్లింల అభివృద్ధి సాధ్యమని జీవన్‌రెడ్డి అన్నారు.మైనార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయంలో భాగస్వాములు కావాలని జీవన్‌రెడ్డి అన్నారు.



## ఎన్నికల ఫిర్యాదులు సెల్‌ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

సాధారణ పరిశీలకులు హెచ్.బసవ రాజేంద్ర



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఎన్నికలకు సంబంధించిన పిర్యాదులు సెల్ ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని సాధారణ పరిశీలకులు హెచ్ బసవ రాజేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల జిల్లాలోని జగిత్యాల,ధర్మపురి శాసనసభ నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదు చేయదలచినట్లయితే తన సెల్ నంబర్ 77801 39582కు తెలియజేయవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ 105 వ దినోత్సవ వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త :**
యూనియన్ బ్యాంక్ 15 వ దినోత్సవ వేడుకలు,ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు 105 వ ఆవిర్భావ దినోత్సవ దినోత్సవ వేడుకలను జూలపల్లి బ్రాంచ్ మేనేర్ దన్ను సురేష్ ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు యూనియన్ బ్యాంకు ఎన్నో సేవలను అందిస్తుందని,బంగారు ఆభరణలపై తక్షణ ఋణసదుపాయం కలదని మేనేజర్ సురేష్ అన్నారు. వారి వెంట ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,అబ్బాపూర్ సర్పంచ్ ఈర్ల మల్లేశం,కుమ్మరి కుంట ఎంపీటీసీ తమ్మడవేణి మల్లేశం, తోట సత్యనారాయణ,డైరెక్టర్ తోగరు శ్రీనివాస్,బ్యాంకు సిబ్బంది,సీసీ జ్యోతి పాల్గొన్నారు.



## మల్లన్న సన్నిధీలో ప్రత్యేక పూజలు

**ఓదెల, ప్రభాత వార్త:**
పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చింతకుంట విజయ రమణరావు నామినేషన్ వేయబోతున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేసి పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజ్జన్న భారీ మెజార్టీతో గెలవాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, నాగపూర్ రవి, వీరయ్య, సదానందం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జన్మదిన వేడుకలు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగ్రామమైన మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు నిండు నూరేళ్ళు ఆయూరారోగ్యాలతో జీవించాలని స్వామి వారిఇ వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామా శాఖాధ్యక్షుడు సుద్దు రాజ్‌కుమార్, రైతు బందు సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశెట్టి నాగేష్, నాయకులు బోయిని సిద్దయ్య, బిఆర్ఎస్‌వి నాయకులు బైరి రవికుమార్, ఉపసర్పంచ్ ఆమీన్, నాయకులు దేవిరెడ్డి, బైరి రాకేష్, బాబయ్య, బండి రాజా, మహేష్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.



## దొరల ఆదిపత్యాన్ని కూలగొట్టి బహుజన రాజ్యం స్థాపిస్తాం

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

**జూలపల్లి,ప్రభాతవార్త :**
బహుజన్ సమాజ్‌పార్టీ జూలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పెద్దపల్లి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష పెద్దాపూర్ గ్రామంలోని పెద్దమమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించి బీఎస్పీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలను తెలియజేశారు. అనంతరం ఉష మాట్లాడుతూ పెద్దపల్లిలో దొరల అధిపాత్యాన్ని కూలగొట్టడమే లక్ష్యం అన్నారు. బిఆర్ఎస్,చీకాంగ్రెస్ పార్టీలు సహజ సంపదను దొచుకుంటూ,వేలాది ఎకరాల భూములను అరాచకాలు చేసి ప్రజలను బెదిరించి లక్షలు కూడబెట్టుకొని సొంత వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీనీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి అండగా ఉండి అభివృద్ధి చేస్తానని ప్రజాముఖంగా తెలియజేశారు.అలాగే పెద్దాపూర్ గ్రామానికి చెందిన 100 మందికి పైగా యువకులు,మహిళలు పార్టీతో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ముదిరాజ్ సంఘ కుల పెద్దలు దాసరి ఉషను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ మహిళా కో కన్వీనర్ దేశబోయిన అఖిల,జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, బీఎస్పీ నాయకులు అమీర్‌శెట్టి రాజిరెడ్డి,గోలి శ్రీనివాస్, రాజేశం, వినయ్,అభిరామ్,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు చిర్రా నిఖిల్, పెంచాల రక్షిత, బూమల్ల మావ్యలు జగిత్యాల జిల్లా స్థాయి సమగ్ర శిక్ష కళోత్సవాల పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 15న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కళోత్సవాల పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజ గోవింద్ రెడ్డి, గైడ్ ఉపాధ్యాయుడు జాజాల ఎల్లయ్య తెలిపారు. విద్యార్థుల ప్రతిభ పట్ల ఎస్ఎంసి చైర్మన్ కోరుట్ల రవి హర్షం వ్యక్తం చేశారు.



## వేములవాడలో గులాబీ జెండాను ఎగురవేయాలి..

### కేసీఆర్‌ను హైట్రిక్ సీఎంను చేయాలి
### సంక్షేమ పథకాల కోసం బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి
### పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరిసింహారావు



కోనరావుపేట, ప్రభాతవార్త
వేములవాడలో నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేసి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. శుక్రవారం కోనరావుపేట మండలం రామన్నపేట, కొలనూర్, నిజామాబాద్, మంగళ్లపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారంలో భాగంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు జోరుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని నాయకులు, కేవలం ఎన్నికల సమయాల్లోనే వచ్చి మాయ మాటలు చేసి మోసం చేసే వారి పట్ల ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతం నిరుపేదల అభ్యున్నతికి కోసం పని చేసే కేసీఆర్‌ను హైట్రిక్ సీఎంను చేద్దామన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలను చేరాలంటే కేవలం బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, తిరిగి అసెంబ్లీకి పంపిస్తేనే సాధ్యమవుతుందన్నారు. మరో రాజకీయ పార్టీకి ఓటు వేస్తే, గతంలో పడ్డ కష్టాలన్నీ పడక తప్పదన్నారు. కేవలం ప్రజా సేవ కోసమే, మీ ప్రాంతా బిడ్డా మీ ముందుకు వస్తున్నానని, ఒక్కసారి ఆశీర్వదించాలని వేడుకున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన వెంట జడ్పీ చైర్ పర్సన్ అరుణ, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డి, రమణారెడ్డి, జీవన్‌గౌడ్, తిరుపతియాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి



కోనరావుపేట, ప్రభాతవార్త
జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనరసింహావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల నాయకురాలు నేరేళ్ల జ్యోతి కోరారు. శుక్రవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో రజక సంఘం మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను చూసి, బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. మూడో సారీ సీఎం కేసీఆర్‌ను సీఎంగా చేస్తేనే మరిన్నీ సంక్షేమ పథకాలు వచ్చి, మన బతుకులు బాగుపడుతాయన్నారు. లేకుండా ఒరే వారు వస్తే మన బతుకులు ఆగమవుతాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు మరింతా అభివృద్ధి చెందాలంటే వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని నేరేళ్ల జ్యోతి ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట మహిళలు ఉన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి రవి శంకర్ కి ప్రచార ఖర్చులను అందించిన విద్యార్థి



మల్యాల, ప్రభాత వార్త:
చొప్పదండి నియోజకవర్గం టిఆర్ఎస్ కు చెందిన అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రవి శంకర్ కు మల్యాల మండలం రామన్నపేటలో జరిగిన ప్రచార కార్యక్రమంలో గ్రామానికి చెందిన కొండగట్టు ఆలయ ధర్మకర్త పోచమల్ల ప్రవీణ్ కుమార్ కుమారుడైన సాత్విక్ తాను దాచుకున్న పాకెట్ మని రూ. 40000 ను ప్రచార నిమిత్తం అందించారు. ఎమ్మెల్యే రవి శంకర్ ఈ సందర్భంగా విద్యార్థి సాత్విక్ అభిమానాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్ రామన్నపేట, సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## అమ్మాయిల ఆత్మరక్షణకై కరాటే ఉపయోగపడుతుంది

### ప్రధానోపాధ్యాయుడు రాజేంధర్



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :
అమ్మాయిల ఆత్మరక్షణకై కరాటే ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజేంధర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కరాటే శిక్షణను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మూడు నెలల కరాటే శిక్షణను ప్రారంభించిన తరుణంలో ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో కరాటే శిక్షణను ప్రధానోపాధ్యాయుడు రాజేంధర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు హెచ్ఎం మాట్లాడుతూ మూడు నెలల పాటు అందించే కరాటే శిక్షణను కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థులకు శిక్షణ అందించనున్నారాని తెలిపారు. కరాటే ఆత్మ రక్షణకే కాకుండా శారీరకంగా మానసికంగా ధృడంగా ఉంచుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటి చైర్మెన్ బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్‌లో ముందస్తు దీపావళి పండుగ వేడుకలు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో మాతృశ్రీ విద్యా మందిర్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు ముందస్తు దీపావళి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తి శ్రద్ధలతో లక్ష్మి దేవికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయులు దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కాగా విద్యార్థులు హిందీ అక్షరమాలలో ఇచ్చిన దీపావళి అనే ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

## పర్యావరణం కలుషితం కాకుండా దీపావళి వేడుకలు జరుపుకోవాలి



మెట్‌పల్లి - ప్రభాతవార్త :
ప్లాస్టిక్ రహితంగా పర్యావరణం కలుషితం కాకుండా మెట్‌పల్లి పట్టణ ప్రజలు దీపావళి పండుగ వేడుకలను జరుపుకోవాలని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం కమీషనర్ మాట్లాడుతూ దీపాలను పోలి ఉండే ప్లాస్టిక్ ప్రమీదలను వేడుకల్లో ఉపయోగించవద్దని కాలుష్య కారణమైన టపాసులను పేల్చవద్దని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్లీన్ గ్రీన్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఫ్రీ దీపావళి జరుపుకునేలా అందరిని ప్రోత్సాహించాలని తెలిపారు. అలాగే టపాసుల షాపు యాజమానులు, స్వీట్ షాపు యాజమానులు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, నిజాం నరేష్, పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్, బిజెపి నేతల తప్పుడు ఫిర్యాదు

### బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు మల్లేస్‌యాదవ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :
ఓటమి భయంతోనే బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగ్‌రావు బిఆర్ఎస్ నేతలపై తప్పుడు ఫిర్యాదులు చేయడం అవివేకమని బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు మల్లేస్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ విజయం ఖాయమై పోయిందని బిజెపి, కాంగ్రెస్ పార్టీల ఓటమి కారరై పోయిందని ప్రజలను తప్పుడు దోవ పట్టించేందుకు ఎలక్షన్ కమీషన్‌కు బిజెపి, కాంగ్రెస్ నాయకులు నాపై తప్పుడు తప్పుడు ఫిర్యాదులు చేసి నా ఇంట్లో ఎలక్షన్ కమీషన్ సిబ్బంది సోదాలు నిర్వహింపజేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. ప్రజాస్వామ్యంలో చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలే తప్ప ఇలాంటి తప్పుడు ఫిర్యాదులతో కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లింగస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ భూమరెడ్డి, బిఆర్ఎస్‌వి నాయకులు బైరి రవి, సార్ల జితేందర్‌రెడ్డి, క్యాతం సురేష్, మాట్ల శ్రీనివాస్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## గండి హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎంపి అర్వింద్ దంపతులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :
నిజామాబాద్ ఎంపి, కోరుట్ల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ నామినేషన్ వేయనున్న సందర్భంగా మెట్‌పల్లి మీదుగా కోరుట్ల వెళ్తున్న తరుణంలో జిల్లా సరిహద్దు అయిన మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని గండి హనుమాన్ దేవాలయాన్ని శుక్రవారం ఎంపి అర్వింద్ దంపతులు సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిజెపి శ్రేణులతో కలిసి నామినేషన్ వేయడానికి మెట్‌పల్లి మీదుగా కోరుట్లకు తరలివెళ్ళారు.

# అట్టహాసంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ నామినేషన్

**గులాబీమయమైన ఓరుగల్లు నామినేషన్‌లో పాల్గొన్న బండా ప్రకాశ్, గుండు సుధారాణి, బస్వరాజు సారయ్య**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం గులాబీమయమైంది. జై కేసీఆర్.. జై కేటీఆర్..జై నరేందర్ అనే నినాదాలతో హోరెత్తింది. వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెలేనయ అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ శుక్రవారం నామినేషన్





దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, కార్య కర్తలు, అభిమానులు వేలాదిగా తరలి రావడంతో దారులన్నీ కిక్కిరిసి పోయాయి. శివ నగర్‌లోని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాసం నుండి ప్రారంభమైన నన్నపునేని నరేందర్ నామినేషన్ ర్యాలీ పోస్టాఫీసు, చౌరస్తా, జేపిఎన్ రోడ్డు, మండి బజార్, పోచమ్మ మైదాన్ మీదుగా గోపాల స్వామి గుడి, ఎంజిఎం సర్కిల్ వరకు సుమారు వేలాది మందితో ముందుకు సాగింది. ఈ ర్యాలీలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఇన్‌ఛార్జి బండా ప్రకాశ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ఉద్యమ కారులు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, మహిళల కోలాటాలు, కళాకారుల ఆట పాటలతో కార్యకర్తల కేరింతల నడుమ నినాదాలతో ఓరుగల్లు దద్దరిల్లింది. ఎంజిఎం సెంటర్‌లో భారీ గజమాలతో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూదన, బొల్లం సంపత్, కార్పొరేటర్లు గందె కల్పన నవీన్, సోమిశెట్టి ప్రవీణ్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, బోగి సువర్ణ సురేస్, పోశాల పద్మ స్వామి గౌడ్ తో క లిసి నన్నపునేని నరేందర్ నామినేషన్ సమర్పించారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదంతో గత ఐదు ఏండ్లలో ఎంతో అభివృద్ధి చేశానని తాను చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందు ఉందన్నారు. అందరికీ అండగా ఉంటానని ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ మార్గనిర్దేశంలో ఈ నియోజకవర్గాఆన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. తూర్పు ప్రజల దీవెనలతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకు వస్తున్నా.. ఆశీస్సులతో ఆదరించాలని, కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నామినేషన్

**కాషాయమైన వరంగల్ తూర్పు నియోజకవర్గం నామినేషన్‌లో పాల్గొన్న బిజెపి నేతలు, ముఖ్య నాయకులు**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 09, ప్రభాతవార్త*





వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు, అభిమానులతో నగరమంతా కాషాయమయం అయింది. జై నరేందర్ మోడీ.. అనే నినాదాలతో హోరెత్తించారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగాఆ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా తరలి వచ్చిన పార్టీ శ్రేణుల, వేలాది మంది కార్యకర్తలు, అభిమానలతో నగర దారులన్నీ కిక్కిరిపోయాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ ఉంచి మున్సిపల్ ఆఫీసు వరకు బిజెపి నేతలు ముఖ్య నాయకులు, వేలాది మంది ప్రజలు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ ర్యాలీలో వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. అనంతరం ప్రదీప్‌రావు మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తనమీద ప్రేమతో ఇంత ఎత్తున తరలి వచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు చూపిన ఈ అభిమానానికి ఎప్పటికీ విధేయుడిగా ఉంటానని అన్నారు. మీ మీలో ఒకడిగా సేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నాని, తన నామినేషన్ కార్యక్రమానికి తరలి రావడమే విజయంగా భావిస్తున్నానని, ప్రజలంతా ఏకమై కమలం



గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరకాలలో బిఆర్ఎస్‌దే విజయం

**- దొంగల ముఠా అంతా కాంగ్రెస్ పార్టీలోనే ఉంది**
**- వారికి పరకాలలో స్థానం లేదు**
**- చల్లా ధర్మారెడ్డి**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పరకాలలో బిఆర్ఎసదే విజయమని దొంగలంతా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని వారికి



పరకాలలో స్థానం లేదని పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం సంగెం మండలం నార్ల వాయి, ఎల్లుగురుస్టేషన్, నర్సానగర్, బిక్కోజి నాయక్‌తండ గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మాట్లా డుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా పరకా లలో బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా మన్నారు. గులాబిజెండా నిరుపేదలకు అండగా నిలి చిందని, కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలు గులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడలేని పథ కాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. దొంగ లంతా కాంగ్రెస్ పార్టీలో చేరారని, బిఆర్ఎస్ గెలుపును ఆపడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల దీ‌వ ెనెలతో బిఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. మూడోసారి కేసిఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ఓటుతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

**-ఓబీసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్**

రామగిరి–ప్రభాతవార్త



బలహీన వర్గాలకు ద్రోహం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో ఓటుతో బుద్ధి చెప్పాలని,బహుజనులకు అండగా నిలుస్తున్న శ్రీధర్‌బాబును అత్యదిక మెజారిటితో గెలిపించాలని కాంగ్రేస్ ఓబీసి సెల్ పెద్దపల్లి జిల్లా అద్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు.మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల కేంద్రంలో బీసీసెల్ మండల అద్యక్షుడు బండారి సదానందం ఆద్వర్యంలో ఏర్పాటు విలేఖరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ మొన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన కేసిఆర్ మాట్లాడుతూ ఇక్కడ బీసీ బిడ్డకు అవకాశం ఇచ్చారని బీసీలందరూ ఓటేయాలని చెప్పడం నిజంగా విడ్డూరం అని,దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా బీసీలను అణగదొక్కి బహుజనులకు అన్యాయం చేసి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి ఎన్నికల సమయంలోనే సంక్షేమ పథకాల పేరుతో మాయమాటలతో ప్రజలను పక్కదోవ పట్టించే కేసీఆర్ కు ప్రజాక్షేత్రంలో ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు.మంథని ప్రాంతాన్ని చదువుల తల్లికి నిలయంగా మార్చిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కు భారీ మెజారిటీతో ఓట్లు వేసి కేసిఆర్ కు బుద్ది చెప్పాలని అన్నారు.తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు.అనేక మంది బహుజన నాయకులను తయారుచేసి చదువు విషయంలో,ఉద్యోగ, విద్య,వైద్యం ప్రతి అంశంలో కూడా బహుజన పక్షాన నిలబడ్డ నాయకుడు శ్రీధర్‌బాబు అని అగ్రవర్ణ కులానికి చెందినప్పటికి ఆయన ఆలోచన విధానం ఎప్పుడు ప్రజల కోసమే ఉంటుందని అన్నారు.కాబట్టి మంథని నియోజకవర్గ ప్రజలంతా ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో చేతి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటితో శ్రీధర్‌బాబును గెలిపించి అరాచక పాలనకు దొర గడీల పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

**మహబూబాబాద్, నవంబర్10, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలనేపథ్యంలో శుక్రవారం నామినేషన్‌ల ప్రక్రియ ముగిసింది. మహబూబాబాద్ నియోజకవర్గానికి మొత్తంగా వివిధ పార్టీలు, స్వతంత్ర్య అభ్యర్థులు 22మంది అభ్యర్థులు 40సెట్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ నెల 13న నామినేషన్ పత్రాల స్రూట్ని ఉంటుందని, 15న అభ్యర్థుల ఉపసంహరణ ఉంటుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ నెల 30న అసెంబ్లీఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, డిసెంబర్ 3న ఫలితాలు వెలువడుతాయని అన్నారు.

# నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



**వేలేరు నవంబర్ 10 ప్రభాతవార్త:**

స్టేషన్గన్పూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి తన నామినేషన్ దాఖలాలు చేశారు. నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీఆ వెళ్లి రెండు సెట్లు వేశారు. నామినేషన్ ప్రక్రియకు ఎమ్మెల్యే డా.టి రాజయ్య, జనగామ జడ్పీ ఛైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, తాటికాయల సర్పంచ్ పెసరు రమేష్, కడియం కుమారై కావ్య, తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో టిఆర్ఎస్ జండా ఎగరడం తథ్యమని, మెజారిటీ కోసం

# ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ పకడ్బందీగా నిర్వహించాలి

## - రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రక్రియ, పర్యవేక్షణను పూర్తి పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా అన్నారు. శుక్రవారం నవంబర్ 10న రామగుండం రిటర్నింగ్ కార్యాలయానికి విచ్చేసిన రామగుండం నియోజక వర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసి, పరిశీలించచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యవేక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సివిజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని, క్షేత్ర స్థాయిలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిక్స్ బృందాలకు సమాచారం అందించి, వాటిని పరిష్కరిస్తున్నామని, రిటర్నింగ్ అధికారి ఎన్నికల సాధారణ పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా నామినేషన్ ఉప సంహరణ అభ్యర్థులచే సమావేశ షెడ్యూల్ వివరాలు, అభ్యర్థుల వ్యయ పట్టికల వివరాలు పరిశీలించి, ఇప్పటి వరకు 74,45,000 రూపాయల నగదును, 22,92,000 విలువల గల 39.41 కేజీల వెండి స్వాధీన పరిచిన వివరాలను పరిశీలించారు. రామగుండం నియోజక వర్గ పరిధిలోని కంట్రోల్ రూం విజిట్ చేసి వివిధ రకాల ఫిర్యాదుల రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, పోస్టల్ బ్యాలెట్, 12డి విభాగం నోడల్ అధికారి జ్యోతి, ఈవిఎం పరికరాల విభాగం నోడల్ అధికారి రాంమోహన్ రావు, ఎఆర్ఓ కుమారస్వామి, సహాయ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్, కంట్రోల్ రూం నోడల్ అధికారి తిరుపతి, ఎంసిసి నోడల్ అధికారి సిహెచ్.నాగేశ్వర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజనీ, సంబంధిత అధికారులు

# మంథని అసెంబ్లీ స్థానానికి 17 నామినేషన్లు దాఖలు

## - ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్



**మంథని - ప్రభాతవార్త:** మంథని అసెంబ్లీ స్థానానికి నామినేషన్ల ప్రక్రియ ముగిసేవరకు మొత్తం 17 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. చివరిరోజు శుక్రవారం 6 నామినేషన్లు దాఖలు కాగా మొత్తం 19 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఆయన తెలిపారు. నామినేషన్లు వేసిన వారిలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు (కాంగ్రెస్), చందుపట్ల సునీల్‌రెడ్డి (బిజెపి), అరికెల్ల రామకృష్ణ (స్వతంత్ర), చల్లా సుజాత (బిఎస్‌పి), చల్లా నారాయణరెడ్డి (బిఎస్‌పి), పుట్ట మధూకర్ (బిఆర్‌ఎస్), చిటా ్యల శ్రీనివాస్ (ధర్మసమాజ్ పార్టీ), అజీత్‌కుమార్ సాగి (ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), పుట్ట శైలజ (బిఆర్‌ఎస్), పోతుల అన్వేష్ (స్వతంత్ర), ఆర్ల నాగరాజు (అలియన్స్ ఆఫ్ డెమా క్రటిక్ రిఫార్మ్‌స్ పార్టీ) చల్లా లక్ష్మణ్ (స్వతంత్ర), నాగినేని జగదీశ్వర్‌రావు (స్వతంత్ర), నూనె రాజేశం (స్వతంత్ర), కొండ మహేందర్ (ఆజాద్ పార్టీ), పోతుల రాజేష్‌కన్నా (స్వతంత్ర),దుర ్గం నగేశ్వర్‌రావు (ప్రజారాజ్య సమితి) నుండి నామినేషన్లు దాఖలు చేశారని ఆయన తెలిపారు.

# బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి నామినేషన్ దాఖలు





- హాజరైన మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, పెద్దిరెడ్డి, గెల్లు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం హుజురాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌తో కలిసి వచ్చి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజుకు అందజేసారు. నామినేషన్ అనంతరం బయటకు వచ్చిన కౌశిక్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ల చివరి రోజు కావడంతో శుభప్రదమైన ఈరోజున పెద్దలతో కలిసి వచ్చి నామినేషన్ పత్రాలను దాఖలు చేసానని, తనకు సంతోషంగా ఉందన్నారు. 2018లో అప్పుడు గెలుపుకు దగ్గర వచ్చి స్వల్ప మెజార్టీతో జారీ పోయాయని, ఇప్పుడు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు వారి ఆశీస్సులతో బిఆర్‌ఎస్ పార్టీ తరుపున పోటీలలో ఉన్నానని, ఈసారి తప్పనిసరిగా అక్కడ కేసిఆర్ సిఎం అవుతాడని, ఇక్కడ శాసనసభ్యునిగా తాను ఎన్నికవుతానని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు అభివృద్దిలో ముందు వరుసలో ఉంటారని కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. అనంతరం మరో నామినేషన్ పత్రాల సెట్‌ను తన తండ్రి పాడి సాయినాథ్‌రెడ్డి, తన భార్య శాలిని, తన సొదరుడు, తన కూతురుతో కలిసి వచ్చి రెండోవ సెట్‌ను దాఖలు చేసారు.

**కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు తరుపున సింగిల్‌విండో చైర్మన్ నామినేషన్ దాఖలు..** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు పక్షాన హుజురాబాద్ సింగిల్‌విండో అధ్యక్షుడు కొరు సుగుణాకర్‌రెడ్డి, విజయులు రెండోవ సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి దాఖలు చేసారు.

**రిటర్నింగ్ అధికారి రాజు..** హుజురాబాద్ శాసనసభ స్థానానికి ఈ నెల 3వ తేది నుండి 10వ తేది సాయంత్రం వరకు ప్రధాన రాజకీయ పార్టీలు, బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి, ఫార్వర్డ్ బ్లాక్, స్వతంత్ర్య అభ్యర్థులతో కలిపి 33మంది 62 సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు పేర్కొన్నారు. ఈరోజుతో ఎన్నికల నామినేషన్ పూర్తయినట్లు తెలిపారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### - ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు వినిత సాహు

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త:** ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలనిఎన్నికల పోలీస్ పరిశీలకురాలు వినిత సాహు తెలిపారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలు, వాటి స్థితి గతులు, భౌగోళిక పరిస్థితుల గురించి, భద్రత చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో ఈవిఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు, ఫైర్ సేఫ్టీ చర్యలు, కౌంటింగ్ రూంల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు, కౌంటింగ్ హాల్‌కు ఎంట్రీ, ఎగ్జిట్ ఉండాలని రెండు వైపులా పోలీసు గార్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. వీరి వెంట డీఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ సదన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.



# సిరిసిల్ల నియోజకవర్గానికి 23 మంది అభ్యర్థుల నామినేషన్ దాఖలు




**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 10, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ ముగిసింది. సిరిసిల్ల నియోజకవర్గానికి మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. నామినేషన్‌లు స్వీకరణ చివరి గడువయిన శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు 23 మంది అభ్యర్థులు 43 సెట్ల నామినేషన్‌లను దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థిగా రాణి రుద్రమ రెడ్డి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ద్యావ దేవయ్య, స్వతంత్ర అభ్యర్థిగా బుస్సా పూర్ ప్రవీణ్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి రెడ్డిమల్ల శ్రీనివాస్, ఇండియా ప్రజా బందు పార్టీ అభ్యర్థి దోసల చంద్రం, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ అభ్యర్థి పల్లికొండ గంగనర్సయ్య, సమాజ పార్టీ అభ్యర్థి గడ్డం హరీష్, స్వతంత్ర అభ్యర్థిగా నక్క హరీష్, స్వతంత్ర అభ్యర్థిగా అన్నారం సాయి కుమార్, స్వతంత్ర అభ్యర్థిగా కోడూరి బాల్‌లింగం, స్వతంత్ర అభ్యర్థిగా కటుకం మృత్యుంజయం తరుపున, స్వతంత్ర అభ్యర్థిగా జంగిడి మధులు నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈ నెల 13న నామినేషన్‌లు పరిశీలన, 15న నామినేషన్‌లు ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది.

## ఎన్నికల పోలీస్ పరిశీలకులుగా వివేకానంద సింగ్‌కు స్వాగతం తెలిపిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జగిత్యాల జిల్లాకు పోలీస్ పరిశీలకులుగా వచ్చిన మేఘాలయ కేడర్‌కు చెందిన వివేకానంద్ సింగ్‌కు పోలీస్ గెస్ట్ హౌజ్ నందు స్వాగతం తెలిపి పుష్పగుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాటు,బార్డర్ చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు, అక్రమంగా రవాణా చేస్తున్న నగదు, విలువైన వస్తువులు, మద్యం మొదలగు వాటి స్వాధీనం, సమస్యాత్మక ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పీ వివరించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గ పరిధిలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ బనవ రాజేంద్ర శుక్రవారం పరిశీలించారు. అలాగే ఈవిఎం స్ట్రాంగ్ రూంలను కౌంటింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ధర్మపురి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివాకర్,డిఎస్పీ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్, బీజేపీ నాయకులు

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి, నగునూర్, కిసాన్ నగర్, శర్మ నగర్‌లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గులాబీ గూటికి చేరినట్లు మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, నగునూరు ఎంపీటీసీ శ్రీనివాస్, దావు రవితేజ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో వచ్చి నగునూరు గ్రామ యువకులు దావు



కమలాకర్, అంకమల్ల అజయ్ కిరణ్, అజయ్, దేవక్ రాజు, రాకేష్, వేణు, అనిల్, వినయ్, విష్ణు, భారతం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ డే వేడుకలు



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ అకౌంటింగ్ డే ఉత్సవాలకు కళాశాల చైర్మన్ వి.రవీందర్‌రెడ్డి అధ్యక్షతన వహించగా శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ డి.హరికాంత్, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ బి.కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికాంత్ మాట్లాడుతూ .. ఏ ఇతర ప్రొఫెషన్‌లో స్థిర పడినా కూడా అకౌంటెంట్ వృత్తి మాత్రం అందరికి అవసరమవుతుందని, కావున అకౌంటింగ్ సబ్జెక్టులో నైపుణ్యాలను జరుపుకుంటున్నారో అదేవిధంగా అకౌంటింగ్ సబ్జెక్టులో ప్రావీణ్యం సంపాదిస్తే ఖండాంతరంగా కూడా కాకుండా మన సేవలను ఇతర ప్రపంచ దేశాలకు అందించేలా ఎదగడానికి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ .. విషయ పరిజ్ఞానాన్ని సిద్ధాంతపరంగా కాకుండా విశ్లేషణాత్మకంగా సాధన చేయాలని హిత బోధ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ .. జీవితాన్ని కూడా అకౌంటింగ్‌లో నేర్చుకున్న బ్యాలెన్స్‌షీట్ లాగానే సమతుల్యత పాటించేలా సాధన చేయాలని సూచించారు. విద్యార్థినిలతో ఇలాంటి నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్స్ డా.బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు, కామర్స్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.


## ఆల్ఫోర్స్ ట్రైనీటాట్స్‌లో ముందస్తు దీపావళి వేడుకలు



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ పాఠశాలలో విద్యార్థులు విద్యనభ్యసించడమే కాకుండా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంలో భాగంగా లక్ష్మీదేవి ఉద్భవం, గణపతితో పాటు లక్ష్మీదేవిని పూజించడానికి కారణం, రావణాసురుని సంహారం వంటి నాటక ప్రదర్శనలను ఉత్సాహంగా ప్రదర్శించినందుకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించి, ముందస్తు దీపావళి సందర్భంగా మాట్లాడుతూ.. దీపావళి అంటే దీపకాంతులతో, సిరిసంపదల రాసులతో, తుల తూగాలనీ, ప్రతీ ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపిస్తే కరీంనగర్ రూపురేఖలు మారుస్తా

**- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే కరీంనగర్ రూపు రేఖలు మారుస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సుమారు 50 వేల మదితో కరీంనగర్ తెలంగాణ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ ప్రదర్శనతో వెళ్లి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలతో కరీంనగర్ మారుమోగింది. నామినేషన్ వేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గంగుల కమలాకర్ ఇక కాసుకో, నిన్ను ఓడించి కరీంనగర్ ఎమ్మెల్యేగా చరిత్ర సృష్టిస్తానన్నారు. కరీంనగర్‌లో నిరంకుశత్వ పాలనకు కరీంనగర్ ప్రజలు చమర గీతం పదుతానని తెలిపారు. గంగులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ జాగ్రత్త అని హెచ్చరించారు. గంగుల కమలాకర్‌పై 40వేల మెజారిటీతో విజయం సాధిస్తానని పేర్కొన్నారు. నాపై విశ్వాసంతో నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలి వచ్చిన వేలాది మందికి కాంగ్రెస్, సీపీఐ, వైఎస్‌టీపీ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ అడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తా అంటూ ధీమా వ్యక్తం చేశారు. గంగుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తానన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగానని కొంతమంది దుష్టశక్తులు నా ఎదుగుదలను ఓర్వలేక నాపై కేసులు బనాయించి, కుటుంబానికి దూరం చేశారని ఆరోపించారు. కరీంనగర్‌లో సాండ్, ల్యాండ్, మైనింగ్, గ్రానైట్ మాఫియా మంత్రి గంగుల కనుసన్నల్లోనే జరుగుతుందంటూ ఆరోపించారు. నేనేంటో ఈనెల 30న ప్రజలు నిర్ణయిస్తారన్నారు. గంగులని అవినీతి, అక్రమాలకు తావులేదన్నారు. గంగుల ఆటలు ఇక సాగవని, మంత్రి అనుచరులతో ఎవరు కుంభకోణాలు చేస్తున్నారో కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు అన్నారు. అక్రమంగా నివాస గృహాలు ఎవరు ఎందుకు కూల్చారో ప్రజలు గమనిస్తున్నారు అని వెల్లడించారు. గంగుల నిరంకుశత్వాన్ని తరిమికొట్టాలని ప్రజలు పిలుపునిచ్చారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడే గంగుల నువ్వు తిన్నదంతా కక్కిస్తా అని హెచ్చరించారు. గంగులకు ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. అధికారం పార్టీపై మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిపిస్తే అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ వందల కోట్లు దండుకుంటున్నారని, పేదల భూములను లాక్కుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్‌లో రౌడీయిజం, గూండాగిరి ఎక్కువైందన్నారు. పేదలపై దాడులు చేస్తున్నారని, నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రౌడీయిజాన్ని అంతం చేస్తానని తెలిపారు. పేదల జోలికి వచ్చే వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కరీంనగర్ ప్రజల గొంతుకనైన తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ జీవితాల్లో మార్పు తీసుకొస్తామని, పేదల రాజ్యాన్ని తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రోహిత్ రావు, రమ్యారావు, వైద్యుల అంజన్‌కుమార్, ఎస్ఏ మోహిన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్, తాజొద్దీన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య సలీముద్దీన్, సీపీఐ నాయకులు సృజన్ కుమార్, సురేందర్ రెడ్డి, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ముందస్తు వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను నాటక రూపంలో, కథల రూపంలో కళ్ళకు కట్టిన విధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆనందంగా నిర్వహించుకుంటాము. ఈ సంతోషకర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించే సమయంలో, తపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు పారమిత తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, ఎన్.ఎడి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ షో

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** విద్యార్థులు తమ భవిష్యత్తు గురించిన కలలను, ఊహలను నిర్దేశించడానికి నైపుణ్యంతో కూడిన ఆలోచనలు చాలా అవసరం దీనిని పురస్కరించుకుని ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫ్యాన్సీ డ్రెస్ షో అలరించింది. చిట్టిపొట్టి చిన్నారులు వివిధ రకాలైన వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు, పాఠశాల డైరెక్టర్ బి.విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ముఖ్యంగా ఫ్యాన్సీ డ్రెస్ షో కార్యక్రమం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు. చిన్నారి విద్యార్థులు సీతారాములు, గోపికాకృష్ణులు, తెలంగాణ ఆడపడుచు, చెట్టు, డాక్టర్, లాయర్, రాణి రుద్రమాదేవి, పూలు, పండ్ల ఆకృతులతో అలరించారు. ఇంతేకాకుండా విద్యార్థులు ఇచ్చినటువంటి సందేశాలు ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం ఈ ఫ్యాన్సీ డ్రెస్ షోను నిర్వహిస్తామని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. కో.ఆర్డినేటర్లు రామ్మోహన్‌రావు, సరోజ, దీపిక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భగవతిలో అలరించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** చిన్నారులకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు భగవతి పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.



నర్సరీ నుండి 2వ తరగతి వరకు చిన్నారులు తమ తమ విభిన్నమైన వేషధారణలతో వేదికపై వివరిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమం ఆద్యంతం చిన్నారుల కేరింతలతో అలరించింది. పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఆస్ట్రోనట్, సేవ్ ద గర్ల్ చైల్డ్, సోషల్ మీడియా సందేశంతో, సైనికుడు, వివిధ వృత్తుల వేషధారణతో తమ వేషధారణ గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో బాగా ఆకట్టుకున్న అర్ధనారీశ్వర, సరస్వతి, గాయత్రిదేవి, దుర్గాదేవి, పల్లెటూరి పిల్లగా, పాప్‌కార్న్, గీత కార్మికుడు వేషధారణ, బ్లడ్ డ్రాప్, రక్తదానం చేయాలన్న సందేశంతో, పండ్లు, కొబ్బరియాక వేషధారణతో వేదికను ఆకట్టుకునేలా చేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ .. చిన్నారుల వేషధారణకు సహకరించిన వారిని, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ చిన్నారులకు అభినందనలు తెలిపారు.

హుజూరాబాద్ వార్త

## కాంగ్రెస్ వచ్చాక ఆరు గ్యారంటీ పథకాలను తప్పక అమలు చేస్తాం



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**
రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ పథకాలను తప్పక అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కమలాపూర్ మండలంలోని మర్రిపల్లి గూడెం, జూజునూరుపల్లి, వంగపల్లి, పంగిడిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. దప్పుచప్పుళ్ళ కోలాటాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. కానీ ఈ ప్రభుత్వం 10 ఏళ్ళ పాలనలో యువతకు మొండి చేయి చూపిందని, నోటిఫికేషన్ వేస్తూ రద్దు చేస్తుంది తప్ప వాటిని నిర్వహించడం లేదని గ్రామాల్లో ఉంటున్న యువత అప్పులు చేసి మరి కోచింగ్ సెంటర్లకు వెళితే నోటిఫికేషన్ రద్దుతో ఉద్యోగాలు లేక కూలీలుగా మారుతున్నారని, కొందరు మద్యంకు బానిసై కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని వాఖ్యనించారు. ఈ ప్రభుత్వానికి ఎన్నికల్లో చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, తిప్పారపు యుగంధర్, వంశీ, జనగాని శివకృష్ణ, బిక్షపతి, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రావు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జమ్మికుంట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల నరేష్ గౌడ్, ప్రశాంత్, సంపత్ రెడ్డి, చందర్, విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీనాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, పాలకవర్గం సభ్యులు, నాయి బ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో ధన్వంతరి చిత్రపటానికి నాయి బ్రాహ్మణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్వకాలంలో ఆయుర్వేదం ద్వారా వైద్య వృత్తిని కనుగొన్న ఘనత ధన్వంతరిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ నాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం మండల శాఖ అధ్యక్షులు మొగిలిచర్ల రవి, కమలాపూర్ టౌన్ అధ్యక్షులు మొగిలిచర్ల రాంబాబు, ఉపాధ్యక్షులు మొగిలిచర్ల మొగిళి, కార్యదర్శి మొగిలిచర్ల ప్రశాంత్, కోశాధికారి మొగిలిచర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మొగిలిచర్ల రాజు, సహాయ కోశాధికారి మొగిలిచర్ల కన్నయ్య, కార్యవర్గ సభ్యులు మొగిలిచర్ల రాజేందర్, మొగిలిచర్ల



రాజేష్, మామూనూరి అనిల్, మొగిలిచర్ల అశోక్, గౌరవ అధ్యక్షులు కుమారస్వామి, వీరస్వామి, సలహాదారులు వీరస్వామి, సాంబయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు, మట్టి దీపాలపై అవగాహన..

మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
ఓటు హక్కును తమ విధిగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలకు, ఒబీలకు, మహిళా సంఘ సభ్యులకు ఓటు హక్కు, దీపావళిలో పండుగ రోజున మట్టీ దీపాలను ఉపయోగించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు తమ హక్కు అని, ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. తమ విధిగా ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. రానున్న దీపావళి పండుగకు హంగులు, ఆర్భాటాలతో కాకుండా మట్టితో తయారు చేసిన దీపాలను ఉపయోగించాలని, మనం రోజు వారీగా వంట కూడా అందులోనే చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, మేనేజర్ భూపాల్ రెడ్డి, డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మల్లీశ్వరి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్లు భావర్ సింగ్, మధుసూదన్, ఈఈ శ్రీకాంత్, సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, దేవేంద్ర, సరళలతో పాటు ఆర్పీలు, ఒబిలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం గోపాల్పూర్లోనే ఉండాలి..



శనిగరం మహిళా సంఘాల విన్నపం

**కమలాపూర్, ప్రభాత వార్త:**
గోపాల్పూర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రం గోపాల్పూర్ లోనే ఉండాలి అంటూ శనిగరం గ్రామంలో ఉండకూడదు అంటూ శనిగరం గ్రామం మహిళా సంఘాలు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసుకొని విన్నవించుకున్నారు. శనిగరం గ్రామంలో గత 15 సంవత్సరముల నుండి మూడు వివోలు, ఆదర్శ, శ్రీ లక్ష్మి, లక్ష్మి గణపతి, మహిళా సంఘాలు వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. కానీ గత రెండు సంవత్సరముల నుండి పిఏసిఎస్ బ్యాంక్ వారు గోపాల్పూర్ ప్యాక్స్ వారు శనిగరం గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దానితో శనిగరం గ్రామ ఐకెపి సెంటర్ కి వరి ధాన్యం రావడం లేదు. దానితో మహిళా బ్యాంక్ అభివృద్ధికి వారు రైతుల వద్దకే బార్దానా ను ఇస్తున్నారు. దానితో శనిగరం ఐకెపి సెంటర్ లో కొనుగోలు చేయకుండా చేస్తున్నారు. మహిళలతో దురుసుగా మాట్లాడుతున్నారు. రైతులు శనిగరం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం పోయకుండా చేస్తూ శనిగరం సొసైటి బ్యాంక్ లో ధాన్యం పోసి కొనుగోలు జరుపుతున్నారు. కావున ఇప్పటికైనా గోపాల్పూర్ గ్రామ కొనుగోలు సెంటర్ ను ఆ గ్రామంలోనే ఉండాలని, శనిగరం గ్రామంలో ఉండకూడదని మహిళా సంఘాల సభ్యులు అందరూ తీర్మానం చేశారు. అధికారులకు విన్నవించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామ మహిళా సంఘాల సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## పివిజిల్లా సాధన కమిటీ జెఏసి ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని 13మండలాల పరిధిలో పివి నర్సింహరావు జిల్లా ఏర్పాటు చేయాలంటూ జిల్లా సాధన కమిటీ జెఏసి ఆధ్వర్యంలో పలు విధాలుగా పోరాటాలు జరుగుతున్నాయి. శుక్రవారం సైదాపూర్ మండల కేంద్రంలో మండల కన్వీనర్ నమిండ్ల రవీందర్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ రవీందర్ మాట్లాడుతూ 13మండాలలతో కూడిన జిల్లా ఏర్పాటు వలన హుజురాబాద్ ప్రాంతం విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాదిస్తుందని, అందువల్ల ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని, స్వర్గీయ పివి నర్సింహరావు పేరున తక్షణమే పివి జిల్లా ఏర్పాటు చేయాలని జెఏసి కమిటీ డిమాండ్ చేసింది. వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, ఈ కరపత్రాల ఆవిష్కరణలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా సాధన జెఏసి కన్వీనర్ బిమోజు సదానందం, మాజీ ఎంపిపి పోడిశెట్టి వెంక్రటాజం, కామిని వీరేశం, మోరె సతీష్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, యాదగిరి, కనుకయ్య, రాజయ , ఓదెలు, చంద్రారెడ్డి, రవీందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రామగుండంలో సత్తా చూపించిన కాషాయదళం

**- నామినేషన్ మహోత్సవానికి భారీగా తరలి వచ్చిన ప్రజలు**
**- బిజెపికి మద్ధతు తెలిపిన జనసేన సైనికులు**
**- శోభాయమానంగా బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి ప్రదర్శన**

గోదావరిఖని, ప్రభాతవార్త.



జైశ్రీరాం... భారత్ మాతాకి జై అంటూ నలు దిక్కులు పెక్కుటిల్లేలా కాషాయ దళం గోదావరిఖని పట్టణంలో హోరెత్తిన నినాదాలతో శుక్రవారం భారీ సంఖ్యలో ర్యాలీ జరిగింది. రామగుండం నియోజక వర్గం నుంచి బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందుల సంధ్యారాణి నామినేషన్ సదర్భంగా నిర్వహించిన ప్రదర్శన ప్రజలను ఆకర్షించింది. రాముడి సాక్షిగా... రామగుండానికి రామరాజ్యం పాలన తీసుకువస్తానని, అవినీతి లేకుండా దేశంలో నరేంద్ర మోడీ పాలనకు అద్ధం పడుతానని అన్నారు.ప్రజలకు సుస్థిరమైన పరిపాలన అందిస్తానని తెలిపారు. రామగుండం బిజెపి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్లే ముందు మొదటగా సంధ్యారాణి భర్త, అత్తమ్మ, అక్క బావల దీవెనలు తీసుకొని తన సొంత గ్రామమైన రామ గుండం మండలం లింగాపూర్ గ్రామం లోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి పాదాల వద్ద నామినేషన్ పత్రా లను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనం తరం నేరుగా జనగామ గ్రామంలోని త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరిఖని కోదండ రామాలయంతోపాటు, జవహార్ లాల్‌నగర్‌లోని దుర్గామాత ఆలయంలో పూజ లను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అర్చకులు సంధ్యా రాణిని విజయీభవ అని దీవిస్తూ తమ ఆశీర్వాదాన్ని అందిం చారు. అనంతరం దుర్గామాత ఆలయం దగ్గర నుంచి గోదావరిఖని ప్రధాన చౌరస్తా, మున్సిపాలిటీ జంక్షన్, ఎన్టీపీసీ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి సంధ్యారాణికి మద్ధతుగా పవన్ కల్యాణ అభిమానులు, జనసేన కార్యకర్తలు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికి, సంధ్యారాణికి మద్ధతుగా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఆట పాటలు, కోలాటాలు, డ్యాన్స్‌లు, డప్పు చప్పుల్లతో ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ నామినేషన్ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మలతో సంధ్యారాణికి ప్రధాన చౌరస్తాలో స్వాగతం పలికారు. అనంతరం బిజెపి అభ్యర్థి మాట్లాడుతూ గోదావరిఖని చౌరస్తా పోచమ్మ సాక్షిగా... పోచమ్మ తల్లి స్థలాన్ని కబ్జా చేసి నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. త్రిలింగేశ్వర స్వామి శివుడి సాక్షిగా... దుర్గామాత దేవీ సాక్షిగా నన్ను గెలిపిస్తే రామగుండానికి రామ రాజ్యాన్ని తీసుకు వచ్చి ప్రజలకు పాలన అందించడంతోపాటు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తానని ప్రమాణం చేశారు. ఇక్కడ స్థానిక నాయకుడు గెలిచాక రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో ఎంతో మంది యువకులను మోసం చేయడంతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయని, ఇలాంటి వారిని మళ్లీ గెలిపిస్తే మరిన్ని కుంభకోణాలకు పాల్పడుతారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్నారని, అలాంటి వారిని సానుభూతితో గెలిపిస్తే రామగుండంలో రావణ కాష్టగా మారుస్తారని ఘాటుగా ఆరోపించారు. గోదావరి నీరు కలుషితమవుతున్న ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంలో కూడా స్థానిక నాయకులు విఫలం అయ్యారని అన్నారు. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గంలో బిజెపి కమల పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గోదావరిఖని ప్రాంతాన్ని ఆరు నెలల్లో స్మార్ట్ సిటీగా మారుస్తానని అన్నారు. అనంతరం ఎన్నికల ఆర్ఓ కార్యాలయంలో తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. పట్టణంలో భారీ స్థాయిలో జరిగిన ఈ ప్రదర్శనలో భాజాపా నాయకులు మీస అర్జున్ రావు, రావుల రాజేందర్, వడ్డేపల్లి రాంచందర్, కొండపర్తి సంజీవ్, జక్కుల నరహరి, క్యాతం వెంకటరమణ, యాదగిరి సత్తయ్య, పెండెం సత్యనారాయణ, బూర్ల లక్ష్మినారాయణ, కోమల్ల మహేష్, బొడ్డుపల్లి రంజిత్, నరేందర్, మామిడి రమేష్ తదితరులున్నారు.

# సమర్ధవంతమైన పాలన కోసం బిఆర్ఎస్‌ను ఎన్నుకోవాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్,**
**టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 30వ తేదీన జరిగే శాసన సభ ఎన్నికల్లో ప్రజలు సమర్ధవంతమైన పాలన కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంను ఎన్నుకోవాలని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య ప్రజలను కోరారు. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న ఎన్నికలలో ప్రజలు కొన్ని శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రానున్న అయిదు సంవత్సరాల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ ప్రాంతంలో జరిగిన అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలలో పాల్గొన్న వారిని ఎన్నుకోవడం వలన దీర్ఘ కాలిక ప్రయోజనాలు ఉంటాయని వారు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

**పార్టీ మ్యానిఫెస్టోతో ప్రతి గడప గడపకు పోయి ప్రచారం చేయాలి**

దీపావళి పండుగ తర్వాత బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, తిరిగి అధికారంలోకి రాగానే అమలు చేయనున్న మేనిఫెస్టో గురించి తమ డివిజన్, గ్రామంలో ఇంటింటికి, గడప గడపకు వివరించి, విస్తృత ప్రచారం చేయాలని వారు కోరారు. గురువారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ అభయ నామినేషన్ ర్యాలీ సందర్భంగా ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు వేలాదిగా హాజరై, తనను ఆశీర్వదించి, మద్ధతు తెలిపిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకైన పాత్ర పోషించిన తనపై 125 కేసులు నమోదు కాగా, అందులో 45 నాన్ బెయిలబుల్ కేసులేనని అన్నారు. 45 రోజుల పాటు జైలు జీవితం గడిపానని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక తనపై ఉన్న కేసులన్ని కొట్టివేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రమే గనుక సిద్ధించకపోతే తన జీవితమంతా కోర్టుల చుట్టూ, జైళ్ల చచుట్టూ తిరగడంతోనే గడిచిపోయేదని అన్నారు. ప్రజల పోరాట చైతన్యంతో, ఉద్యమ స్ఫూర్తితో, కార్యాచరణతో రాష్ట్రం ఏర్పడగా, తనపై ఉన్న కేసులన్ని కొట్టివేశారని అన్నారు. తనపనై నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా గొప్ప అవకాశం ఇచ్చారని, వారికి కృజత ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మున్సిపల్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయ, కార్పొరేటర్ గాదం విజయ నందు, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, తానిపర్తి గోపాల్ రావు తదితరులున్నారు.



# రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రేపటి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠా కూర్ అన్నారు. స్థా నిక దుర్గా నగర్‌లో శుక్ర వారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసి న కార్య క్ర మంలో రామ గుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సభ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 12గంటలకు గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగే సభకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు పలువురు నాయకులు రాను న్నా రని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజ లందరూ పాల్గొని, సభను విజయవంతం చేయా లని, ఈ ప్రాంత సమస్యలను వివరిద్దామని అ న్నారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 ఆధ్వర్యంలో బుధవారం కోడిమ్యాలలో వాలీబాల్ పోటీలు జరుగగా, పోటీలలో సుల్తానాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సహని సత్యం ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. 19 సంవత్సరాల విభాగంలో ఈ నెల 10వ తేదీ నుంచి సిద్ధిపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు జిలాని సహకారం అందించారు. క్రీడాకారుడిని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, స్పోర్ట్స్ మెనేజర్ సునీల్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

## ఎబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన బిజెపి పార్టీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకుండా బిజెపి మాదిగలను సంవత్సరాల కొద్ది నమ్మించి మోసంతో గొంతు కోస్తోందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య మాదిగ ఆరోపించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 11న హైదరాబాద్‌లో జరుగనున్న సభకు వస్తున్న ప్రధాని మోడీ మళ్లీ మా హక్కులను కాలరాయడానికి చేసే కుట్రనేనని అన్నారు. బిజెపి అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో ఎబిసిడి వర్గీకరణ చేస్తామని స్వయంగా బిజెపి పెద్దలు కిషన్ రెడ్డి, సుష్మా స్వరాజ్ చెప్పి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 5 సంవత్సరాల తర్వాత ఇచ్చిన తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగ, మాదిగ ఉప కులాల బాగు కోసం అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికే మాదిగలు ఓట్లు వేస్తామని ప్రకటించారని తెలి పారు. సమావేశంలో పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి చంటి మల్లేష్, పెద్దపల్లి మండలం కో ఆర్డినేటర్ సంటి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి అరికిల్ల రామన్న, నాయకులు కుడిదల వెంకటేష్, నక్క రాజేష్, సముద్ర రాజు తదితరులున్నారు.

## రైతులకు నాణ్యమైన మందులు, విత్తనాలు అందించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రైతులకు దుకాణాదారులు నాణ్యమైన పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు అందించాలని ఎవో డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలో పలు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ దుకాణాదారులందరూ లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు అమ్మేటప్పుడు ఖచ్చితంగా బిల్లులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు మట్ట శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, రవీందర్ రావు, తిరుపతి రావు, మల్లారెడ్డి, రమేష్ తదితరులున్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్మర్యంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ పురోహితులు రాచర్ల పార్ధపారధి శర్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. దాతలు, భక్తులు సంఘ సభ్యుల సమిష్టి సహకారంతో ఆలయ నిర్మాణం యుద్దప్రాతిపధికన పూర్తి చేసుకోవాలని సంఘ అధ్యక్షులు ముత్యాల రాజిరెడ్డి కోరారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి, సభ్యులు లక్కిరెడ్డి ప్రతాపరెడ్డి, మధుసుదన్‌రెడ్డి, పోచిరెడ్డి, సత్యంరెడ్డి, రాజిరెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలో 75 వేల నగదు పట్టివేత




**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల తనిఖీలలో భాగంగా గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద శుక్రవారం నిర్వహించిన తనిఖీలలో 75 వేల నగదును పట్టుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. కామారెడ్డి నుండి హుజురాబాద్‌కు వెళ్తున్న మల్లన్నగారి భూమరెడ్డి నుండి 75 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పట్టుకున్న నగదును జిల్లా గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు. తనిఖీలలో ఎస్సైతో పాటు చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

### జిల్లా ఎన్నికల అధికారి పమేలాసత్పతి

**మానకొండూర్, ప్రభాతవార్త :**
ఎన్నికల నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం మానకొండూర్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఎన్నికల నామినేషన్ చివరి రోజు కావడంతో మానకొడూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు వచ్చిన నామినేషన్ వివరాలు, వాటితో దాఖలు చేసిన పత్రాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారులు వచ్చిన నామినేషన్‌లను పరిశీలించి నామినేషన్‌ల స్వీకరణ నిర్వర్తించాల్సిన అనంతరం పరిశీలన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు లక్ష్మీకిరణ్, మహేశ్వర్, తాహసీల్దార్ రాజు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో గల్ఫ్ సంఘాల నాయకులు

### జగిత్యాల జిల్లాలో ఇద్దరు అభ్యర్థులు

### ధర్మపురి,కోరుట్ల నియోజకవర్గాల బరిలో గల్ఫ్ జెఏసి నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వలస కార్మికులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని,వారికోసం గల్ఫ్ బోర్డుతో కూడిన సమగ్ర ఎన్నారై పాలసీ తీసుకురావడమే తమ లక్ష్యమని దుబాయి కేంద్రంగా పనిచేసే ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కిరణ్‌కుమార్ పీచర అన్నారు.గల్ఫ్ కార్మికులు గ్రామాల్లో లేరనే సాకుతో వారి పేర్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల నుంచి తొలగిస్తున్నాయని ఈ ఎన్నికల్లో వారికి బుద్ది చెబుతామని ఆయన అన్నారు.గల్ఫ్‌సంఘాల బలపర్చిన కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావుకు మద్దతుగా గల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందం శుక్రవారం మల్లాపూర్ మండలం గుండంపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా గల్ఫ్ కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 32 నియోజకవర్గాల్లో గెలుపుఓటమిలో ప్రభావితం చేయగల సత్తా గల్ఫ్ ఓటు బ్యాంకుకు ఉన్నదని అన్నారు.కోరుట్ల నుండి చెన్నమనేని శ్రీనివాసరావు,వేములవాడ నుంచి గుగ్గిల్ల రవిగౌడ్,నిర్మల్ నుంచి స్వదేశ్ పరికిపండ్ల,ధర్మపురి నుంచి బూత్కూరి కాంత,ఆర్మూర్ నుంచి బూస రాకేష్ యాదవ్,అయిదురుగు గల్ఫ్ జెఏసి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్‌పై సింహం గుర్తుతోపోటీలో ఉన్నారని,సిరిసిల్ల నుంచి కృష్ణ,దొనికెని ఇండిపెండెంట్‌గా రంగంలో ఉన్నారని వీరందరినీ గెలిపించాలని భీంరెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ జెఏసి నాయకులు,సంగెం మోహన్‌రెడ్డి,రఘు,ఎలిగేటి,గల్ఫ్ రిటనీలు లక్ష్మణ్,సాయిలు,బుచ్చిరెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ మసీద్ వద్ద ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల పట్టణ పురానిపేట్, జమ మసీద్ దగ్గర ముస్లిం మైనార్టీ నాయకులను కలిసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను,బిఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.

## ముగిసనల అసెంబ్లీ ఎన్నికల నామినేషన్

### చివరిరోజు 12మంది అభ్యర్థులు

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వివిధ పార్టీల నుండి, అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా 12మంది నామినేషన్లు శుక్రశారం వేశారు. మానకొండూర్ అసెంబ్లీ ఎస్సీ రిజర్వేషన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉప్పులేటి లక్ష్మణ్, ముషీరాబాద్ లింగరాజ్, చంద్రకాంత్‌గాంధారి(స్వతంత్ర అభ్యర్థులు),డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ(కాంగ్రెస్ పార్టీ), నిషాని రామచంద్రం(బీఎస్పీ), ఆరెపల్లి మోహన్(బీజేపీ), జీడి సదయ్య(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), నిషాని కృష్ణకుమార్(భారత చైతన్య యువజన పార్టీ), ఎరుపుల బాలకిషన్(బిఆర్ఎస్), పత్యం శ్రీనివాస్(యుగతులసి పార్టీ), జక్కనపెల్లి గణేష్(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), లంక దాసరి నవీన్‌ప్రసాద్(ఆల్ ఇండియా హిందుస్థాన్ కాంగ్రెస్)పార్టీల అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. పలు పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కిరణ్‌కు అందజేశారు. శుక్రవారం నామినేషన్ చివరి కావడంతో పార్టీల అభ్యర్థులు కార్యకర్తలు నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. మానకొండూర్ నుండి సదాశివపల్లి వరకు పలు వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# చొప్పదండి వార్త



## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిర్ధారణ అయిన గ్రామస్తులకు సమీపంలో గల డాక్టర్‌ను సంప్రదించాలని లయన్స్ క్లబ్ అద్యక్షులు లయన్ చెన్నమాధవుని పవనసుత రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షులు లయన్ చెన్నమాధవుని పవనసుత రాజు, ఎంజెఎఫ్ క్లబ్ పూర్వపు అద్యక్షులు లయన్ బొంగొని దామోదర్, ఉపాధ్యాక్షులు లయన్ మేచినేని రామేశ్వర్‌రావు, సహాయ కార్యదర్శి లయన్ జె. శంకరయ్య, గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంటశాల ప్రారంభం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి (బొమ్మల గుడి) దేవాలయంలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్యాన్నదానంలో భాగంగా ఆలయ ట్రస్టీ అయిన కొండూరు కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో మహాలక్ష్మి ఐరన్ అండ్ హార్డ్‌వేర్ యజమాని రామడుగు సునీత రవీందర్ రావు దంపతుల సౌజన్యంతో నిర్మించబడిన వంటశాలను ఆలయ పూజారి మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొండూరి కుటుంబ సభ్యులు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భవాని భజన సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా తనిఖీ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

**ఓదెల, ప్రభాత వార్త:**
ఎన్నికల పకడ్బంధీ నిర్వహణలో భాగంగా ఓదెల మండలంలోని గుంపుల వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని పెద్దపల్లి నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సిఎన్ శ్రీధర్ (ఐఏఎస్) పరిశీలించారు. వాహనాల తనిఖీలో విధులు నిర్వహిస్తున్న తీరు తెలుసుకుని అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఆయన వెంట తహశీల్దార్ యాకన్న, సుల్తానాబాద్ సిఐ జగదీష్, ఎస్ఐ శ్రీధర్, ఆర్ఐ రాజేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దాతల దాతృత్వంతో నిరంతరంగా రాగిజావ

## ఆదర్శంగా నిలుస్తున్న అంబేద్కర్‌నగర్ పాఠశాల విద్యార్థులకు రాగిజావతో మంచి గుర్తింపు



*కట్టంగూర్, నవంబర్ 10, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులకు పాఠశాలలో ఉదయం అల్పాహారంగా రాగిజావను అందజేస్తూ దాతలు తమ దాతృత్వాన్ని చాటుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలకేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాలో మొత్తం విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే. ఆయా కుటుంబాల వారు నిత్యం కూలీ,నాలి చేస్తేనే పొట్టగడిచేది. అలాంటి తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం పంపి తాము కూలీలకు పయనమవుతారు. మధ్యాహ్నం పాఠశాలలో ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విషయం విదితమే. దీంతో ఇట్టి పరిస్థితిని గమనించిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి ఎంతో చొరవతీసుకొని స్వయంగా డబ్బులను సమకూర్చడంతోపాటు దాతల సహకారంతో రాగిజావను విద్యార్థులకు అల్పాహారంగా అందజేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తోంది అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల. శుక్రవారం ఆ పాఠశాలలో జరిగిన విద్యాకమిటీ సమావేశంలో నవంబర్ మాసానికి రాగిజావను అందించేందుకు స్థానిక గ్రామపంచాయతీలో అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న పంప్ మెకానిక్ అన్నెపర్తి గిరి దంపతులు ముందుకు వచ్చారు. అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న అల్పాహారం రాగి జావను చూసి ఎంతోమంది సంతోషం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను, దాతలను పెద్దఎత్తున ప్రశంసిస్తూ అబినందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉదయం అల్పాహారంలో భాగంగా రాగి జావను విద్యార్థుల తల్లి దండ్రులు, సమాజ భాగస్వామ్యంతో అందజేస్తున్నామని, ఇది తమ పాఠశాలకు ఎంతో గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు రాగి జావ అందించడం ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. తద్వారా విద్యార్థులు విద్యాభ్యాసంలో చక్కగా పాల్గొంటారని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల హాజరుశాతం కూడా గణనీయంగా పెరుతుందన్నారు. ఇందకు తమ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడి శంకర్, సహచర ఉపాధ్యాయులు శ్యామల రవికుమార్, తూడి స్వరూపారాణిలతోపాటు ఎస్ఎంసి కమిటీ, కాలనీవాసుల సహకరం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అన్నెపర్తి గిరిని హెచ్ఎం ఇందిరాదేవి, ఉపాధ్యాయులు రవికుమార్, స్వరూపారాణి, ఎస్ఎంసి చైర్మన్ మేడి శంకర్, ఊట్కూరి రాజశేఖర్, రత్నం భార్గవి తదితరులు అభినందించారు.

# 3వ సెట్ నామినేషన్ దాఖలు చేసిన చల్మెడ

*వేములవాడ, ప్రభాతవార్త.*




బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు శుక్రవారం తన 3వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మజీద్ కమిటీ అధ్యక్షులు బషీర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు దప్పుల అశోక్, గడ్డం హనుమండ్లుతో కలిసి వెళ్లిన చల్మెడ వేములవాడ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మధుసూదన్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పద్మ

*చందుర్తి, ప్రభాతవార్త.*



రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన ముస్కు పద్మను నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కాముని వనిత శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముస్కు పద్మ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా, ఎంపిటిసిగా పని చేశారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించారు. ఈ సందర్భంగా పద్మను డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్, జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపటి రామస్వామి తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కూడా పని చేస్తానని అన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలి






## ఇండియా లెట్రసీ ప్రాజెక్ట్ కెరీర్ గైడ్ కిషోర్‌బాబు

*కట్టంగూర్, నవంబర్ 10, ప్రభాతవార్త*

విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఇండియా లెట్రసీ ప్రాజెక్ట్ కెరీర్ గైడ్ కోటా కిషోర్‌బాబు విద్యార్థులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్‌లోశుక్రవారం ఇండియా ప్రాజెక్ట్ ఇండియా లెట్రసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ (విద్య భవిష్యత్ కార్యాచరణ)పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోట కిషోర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచస్థాయిలో జరుగుతున్న సాంకేతిక పరమైన మార్పుల గురించి వివరించారు.విద్యార్థులు వారి ఆసక్తి అభిరుచులకనుగుణంగా ఎలాంటి కోర్సులను ఎంచుకోవాలనేవిషయంను విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రాజెక్టు యొక్క చాట్,బాట్,హెల్ప్ లైన్ నెంబర్ ద్వారా కోర్సులు వివిధ సంస్థలు అందించే ఉపకార వేతనాలు విద్యార్థుల యొక్క వ్యక్తిత్వ వికాసం తదితర అంశాల గురించి ఇచ్చిన హెల్ప్‌లైన్ నెంబర్‌ల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కువైట్‌లో బండపల్లి వాసి మృతి

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రేగుల బాబు (35) అనే యువకుడు ఫిట్స్‌తో శుక్రవారం కువైట్ ఆసుపత్రిలో మృతి చెందాడు. బాబు ఉపాధి నిమిత్తం సంవత్సరం క్రితం కువైట్‌కి వెళ్లి అక్కడ ఓ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. కంపెనీలో పనులు ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చి పడుకున్న సమయంలో ఫిట్స్ రావడంతో స్నేహితులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పు సప్పు చేసి దేశం కానీ దేశం వెళ్లి అక్కడ మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతుడు బాబుకు భార్య కల్యాణి, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించేందుకు గల్ఫ్ ఐక్యవేదిక వారు ఏర్పాట్లు చేస్తున్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.




# బిఆర్ఎస్ అభ్యర్థి రవీంద్రకుమార్ గెలుపుకై పూజలు

### ...యూత్ అధ్యక్షుడు పొట్ట మధు

*దేవరకొండ,10నవంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ ఎమ్మెల్యేగా రమావత్ రవీంద్రకుమార్ గెలవాలని కోరుతూ శుక్రవారం దేవరకొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొట్ట మధు నల్లగొండ నియోజకవర్గం దర్వేశిపురంలోని ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్రకుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని పూజలు చేసినట్లు తెలిపారు.ఆయన వెంట షేక్ జమీర్‌బాబా, అంకురి సంతోష్,నాగిళ్ల సంతోష్; జెల్లా వెంకటేష్, రాయల రవికిరణ్,తదితరులు ఉన్నారు.



# డిండిలో ఘనంగా గార్మీ పండుగ వేడుకలు

*డిండి, నవంబర్ 10, ప్రభాతవార్త*

డిండి మండలకేంద్రంలో గార్మీ పండుగ వేడుకలను శుక్రవారం రోజు మహబూబ్ ఏ సుభాని దర్గా దగ్గర గార్మీ పండుగను పురస్కరించుకొని దుర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం రాత్రి భారీ ఎత్తున ఊరేగింపుతో గంధము తీసుకొచ్చారు .ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాజినేని వెంకటేశ్వరరావు, తూము నాగార్జునరెడ్డి ,జంగారెడ్డి,మేకల సాయమ్మకాశన్న, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గుర్రం రాములు, పున్న లింగమయ్య, దొంతినేని భగవంతు రావు, బాదముని శ్రీనివాస్‌గౌడ్, గిరమోని శ్రీను, గుర్రం సురేష్, వంగాల శేఖర్‌రెడ్డి, గంజి సురేష్, రషీద్,సిహెచ్ ప్రమీల, ఏం.ఏ.కలీం, బాబా, రషీద్, నిరంజన్ ,ఇస్మాయిల్, సోహెల్, షబ్బీర్,కరీం రహీం, అన్వర్, నిరంజన్, షబ్బీర్, వహాబ్, ఖయ్యూం, ముస్లిం మైనారిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఐపిఎస్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

దీపావళి పండుగను పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ మాట్లాడుతూ దీపావళి అనగా దీపముల వరుస అని అర్థమని, అనగా మనుష్యులలోని అజ్ఞానపు చీకట్లను తొలగించుకొని, సన్మార్గం వైపు నడవాలని దీపపు వెలుగు తెలియజేస్తుందని, దీపావళి రోజును విద్యార్థులందరూ ఒక దీపం వెలిగించాలని, ఆ దీపపు వెలుగు మానవత వ్రంతో సన్మార్గం వైపు దారి చూపే వెలుగు కావాలని అన్నారు. ఐపిఎస్ పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ తెలిపారు. చిన్న పిల్లల వేషాధారణలతో, నృత్యాలతో పండుగ వాతావరణం కనిపించేలా ఘనంగా నిర్వహించారు. చేడుపై మంచి



సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి సంబురాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# కాంగ్రెస్ నుంచి తిరిగి టిబిజికెఎస్ గూటికి చేరిన శ్రేణులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

టిబిజికెఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన టిబిజికెఎస్ శ్రేణులు తిరిగి శుక్రవారం టిబిజికెఎస్‌లో చేరారు. వీరికి యూనియన్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల సమస్యల పట్ల ఎల్లవేళలా అప్రమత్తతో ఉండి, పరిష్కరిస్తూ వస్తుందని, కొంత మంది లేనిపోని అపోహలు సృష్టించి కార్మికులను మభ్య పెట్టి చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని, అటువంటి వారి ఆటలు సాగవని అన్నారు. యూనియన్‌లో చేరిన వారిలో ఐ.రాజేశం, సంపత్ రెడ్డి, ఉపేందర్, సంతోష్, ప్రసాద్, మహేందర్, శ్రీనివాస్, రాజేష్‌తోపాటు 20 మంది కార్మికులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, ప్రాజెక్ట్



కార్యదర్శి కొంగర రవీందర్, నాయకులు సూర్య శ్యాం, ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, గోపాల రావు, మధుసూదన్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్, సత్యనారాయణ తదితరులున్నారు.

# అలరించిన జిల్లా స్థాయి కళోత్సవ పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కళోత్సవ పోటీలలో భాగంగా పెద్దపల్లి మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం వివిధ అంశాలపై జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఒకల్ మ్యూజిక్, ఫోక్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, డ్రామా, చిత్రలేఖనం తదితర విభాగాలలో నిర్వహించిన పోటీలలో వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే కళోత్సవ్ పోటీలకు పంపించడం జరుగుతుందని జిల్లా సెక్టోరల్ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.ఆగయ్య, ప్రవీణ్, గాయత్రి, పెద్దపల్లి ఎంఈవో



సురేందర్ కుమార్, సిఆర్‌పిలు ఎండి.యూసుఫ్, రవీందర్, బి.వెంకటేశం, కె.సుధాకర్, ఎస్.శ్రీనివాస్, ఈ.శ్రీనివాస్, శ్రీలత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని ప్రవేశ పెట్టే కుట్రలు చేస్తున్న బిజెపి చిత్తు చిత్తుగా ఓడించాలి

### కెవిపిఎస్ సహాయ రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు సురేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

భారత రాజ్యాంగ స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని ప్రవేశ పెట్టే కుట్రలు చేస్తున్న బిజెపి చిత్తు చిత్తుగా ఓడించాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ ముద్రించిన ఛలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి, డిసెంబర్ 4న ఛలో ఢిల్లీకి తరలి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు, దౌర్జన్యాల పెరిగాయని అన్నారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగా రావు కమిటీ



భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధ పడటం లేదని అన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్, జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి నవీన్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, అధ్యక్షులు ప్రశాంత్ ఉన్నారు.

# సిరిసిల్ల అభివృద్ధి, సంక్షేమం కెటిఆర్‌తోనే సాధ్యం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్ రావుపల్లె, పాపయ్య పల్లె గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి, సంక్షేమం కెటిఆర్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. అభివృద్ధికి పట్టం కట్టండని ప్రజలకు పిలుపునిచ్చారు. నవంబర్ 30న ప్రతి ఒక్కరూ మంత్రి కెటిఆర్‌కు ఓటు వేసి భారీ మెజారిటీని ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామానికి కెటిఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. రైతులకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లదని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే పార్టీలను నమ్మవద్దని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన కొంత మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు, ఫ్యాక్స్ డైరెక్టర్ మిరాల భాస్కర్ యాదవ్, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, ఎంపిటిసి దుర్గాప్రసాద్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ ఎసి రెడ్డి రాంరెడ్డి, ఉప సర్పంచ్ సతీష్ యాదవ్, నాయకులు లింగారెడ్డి, గోట్ల ఐలయ్య, బాల్ రెడ్డి, ఎడ్ల రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన టిఆర్ఎస్‌వి గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు


గోదావరిఖని, ప్రభాతవార్త.



టిఆర్ఎస్‌వి గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు అరుణ్ సాయి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

## వరి మార్పిడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించి మల్లారెడ్డి విశ్వ విద్యాలయ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో మల్లారెడ్డి విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ బిఎస్‌సి వ్యవసాయ డిగ్రీ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులు రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాంలో భాగంగాగ్రామంలోని రైతులకు వరి మార్పిడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరి నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, ఎఈఓ శ్వేత, రైతులు పాల్గొన్నారు.

# గాయత్రి జూనియర్ కళాశాలలో వ్యాస రచన పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గాయత్రి జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా పోటీలను నేటి సమాజంలో విద్యార్థి బాధ్యత అనే అంశంపై నిర్వహించగా, జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులు పాల్గొని, వారి ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సురేష్, వెంకట్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అవినీతి పాలనకు మారుపేరు బిఆర్ఎస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు

*మంథని - ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాలన రోజురోజుకు పెరిగిపోయిందని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షకోట్ల ప్రజాధనాన్ని కెసిఆర్ కుటుంబం లూటీ చేసిందని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన మంథని నియోజకవర్గం కాటారం మండ లంలోని చింతకానిలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత చింతకాని గ్రామంలోని శ్రీ చెన్నకేశవుల ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి బిఆర్ఎస్ పాలన మొదలైనప్పటి నుండి అవినీతి పాలన రోజురోజుకు పెరిగిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలు రెండుసార్లు కెసిఆర్‌ను నమ్మి ప్రజలు గద్దెనెక్కిస్తే ప్రజల శ్రేయస్సును మరిచి కేవలం కమీషన్లు తెచ్చిపెట్టే పథకాలను అమలులోకి తీసుకవచ్చి కోట్లు కమీషన్లు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లోనే గ్యారెంటీ పథకాలను అమలుచేస్తామన్నారు.



మంథని నియోజకవర్గంలో కాళేశ్వరంప్రాజెక్టును నిర్మించి ఈ ప్రాంత ప్రజలకునీళ్లు లేకుండా ఇక్కడి నుండి ఇసుకను తరలించుక పోతున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల బ్యాక్‌వాటర్ మూలంగా మంథని ప్రాంత రైతులు నాలుగు సంవత్సరాల నుండి ముంపుకు గురై తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. నష్టపోయిన రైతాంగానికి నేటికి పంట నష్టం ఇప్పించలేదన్నారు. ప్రాజెక్టు కోసం మన రైతులు భూములను త్యాగం చేస్తే వారికి పంటనష్ట కూడ ఇవ్వటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని నియోజకవర్గంలోని రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రత్యేక దృష్టిసారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పాలనలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకోసం నిరంతరం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి ఆదరించాలని ఆయన కోరారు. అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి

### మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్

*మంథని - ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మంథని ప్రజలు అండగా ఉండి ఆదరించాలని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపుకోసం ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అధిక మెజార్టీతో మంథని ప్రజలు గెలిపించాలని కాంగ్రెస్ మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని బొయినిపేట, గొల్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే బిఆర్ఎస్ నాయకులు తెలంగాణను దోచుకున్నారని లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయి శిథిలావస్థకు చేరుకుందని ఈ ప్రాజెక్టు మూలంగా మంథని మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వేలాది ఎకరాలు ముంపుకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవట లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటంతో పాటు



రైతులను, కౌలురైతులను అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. పేదవర్గాలకు అన్నివిధాలుగా న్యాయం జరగలంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి శ్రీధర్‌బాబును గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సింగారపు కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, లైశెట్టి రాజు, బండారి ప్రసాద్, పర్వవేన మోహన్‌యాదవ్, ఆరిఫ్, పోలు శివ, ఎల్లంకి వంశీ, షబ్బీర్, మాజీ ఎంపిటిసి పోలు రజిత ఒడ్నాల ప్రవల్లిక, డిసిసి కార్యదర్శి ఆయేషా ఫాతిమా, కూర విజయ, మార్పాక నిహారిక, హుస్సే నీభీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మంథనిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తాం

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కనుమరుగైపోయిందని మాజీ టిడిపి నాయకుడు మాదాడి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమని మంథనిలో టిడిపికి తిరిగి పూర్వవైభవం తీసుకవస్తామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మేదరవేన ఓదేలు యాదవ్ పేర్కొన్నారు. ఒక వ్యక్తితో పార్టీ లేకుండా పోదని వ్యక్తులు వారి స్వార్థ రాజకీయాలకు పార్టీని మారుతారన్నారు. తెలుగుదేశం పార్టీని వీడిన శ్రీనివాస్‌రెడ్డి తెలుగుదేశం పార్టీపైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. టిడిపి కోసం కష్టపడే వారు పార్టీని వీడివెళ్లరన్నారు.నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు అధైర్య పడవద్దని ఆయన కోరారు.

## కమాన్‌పూర్ గ్రామ యూత్ అధ్యక్షునిగా త్రినాథ్

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*

కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా త్రినాథ్‌ను నియమించారు. శుక్రవారం శ్రీనుబాబు నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపుకోసం యూత్ కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జెమినిగౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువకులంతా ఏకమై సేవాకార్యక్రమాలు చేయటం అభినందనీయం

### - బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*

యువకులందరు ఏకమై సేవాకార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని ప్రభుత్వంతో కలిసి పనిచేయాలన్న మంచి ఆలోచనను స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శుక్రవారం



కమాన్‌పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు నారగోని సతీష్‌గౌడ్ వారి సభ్యులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పుట్ట మధు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసలుగా కాకుండా యువకులు సేవాకార్యక్రమాలు చేపట్టడ ఎంతో సంతోషకరమన్నారు. తాను చేస్తున్న సేవాకార్యక్రమాలను చూసి సేవాకార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ బిసి బిడ్డగా తనకు మూడోసారి టికెట్ కేటాయించాడని తనను కమాన్‌పూర్ మండల ప్రజలు ఆదరించాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఓడించటమే నాలక్ష్యం

### - గజ్వేల్ స్వతంత్ర అభ్యర్థి చంద్రమోహన్

*మంథని - ప్రభాతవార్త*



గజ్వేల్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఓడించటమే తాను ధ్యేయంగా పనిచేస్తానని గజ్వేల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మంథనికి చెందిన దాసరి చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా అవినీతి మయంగా నిర్మించాడని ప్రజాధనం లక్షకోట్లను నీటిపాలు చేశాడన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీలతో మంథని నియోజకవర్గం రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. ఈ ప్రాజెక్టు ద్వార రైతుల భూములు ముంపుకు గురవుతున్నాయన్నారు. గజ్వేల్‌లో కెసిఆర్ ఓటమి పాలైతే రాష్ట్రంలోని రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి ఇల్లుతిరుగుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కెసిఆర్‌ను ఓడించటమే లక్ష్యంగా ప్రచారం చేస్తానని ఆయన తెలిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు మద్దతుగా నేతకాని విద్యార్థి సంఘం ప్రచారం

*మంథని - ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలో బిసి బిడ్డ అయిన పుట్ట మధుకు మద్దతుగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తామని నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో ఎంతోమంది పేదలకు సేవ చేస్తూ పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిల్లు చేస్తూ పేదవిద్యార్థులను చదివిస్తున్న పుట్ట మధుకు తమ విద్యార్థి సంఘం పూర్తిగా మద్దతు తెలుపుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతకాని సంఘానికి రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడ ఇవ్వలేదన్నారు. మంథని నియోజకవర్గంలోని నేతకాని కులస్తులందరిని ఏకం చేస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధుకు మద్దతుగా ప్రచారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సెగ్గెం రాజేష్, విద్యార్థి సంఘాల సోషల్ మీడియాయ ఇంచార్జీ బొర్లకుంట రాజేష్, మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం ప్రశాంత్, బెల్లంపల్లి నియోజకవర్గం ప్రెసిడెంట్ దుర్గం భానుప్రసాద్, తాండూరు మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు రూపేష్, గోమాస సుదాకర్,దుర్గం రాజ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరం

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*



కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామంలో శుక్రవారం రేనే ఆసుపత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామస్తులకు సహాయసహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ వెంకటేశ్, ఉపసర్పంచ్ లింగల కుమార్, బిఆర్ఎస్ నాయకులు భూతపల్లి సాయి కృష్ణ, కారోబార్ ఇరుగురాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి రేపు ఆ మూడు సీట్లు కూడా రావు

మొదటి పేజి తరువాయి..





శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీష్‌రావుతో పాటు మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు హజరైయ్యారు. నియోజకవర్గంలోని నలుమూలాల నుండి జనం నలబై వేలకు పైగా మంది తరలివచ్చారు. హుజురాబాద్‌రోడ్.. వీణవంక రోడ్.. కోరపల్లి రోడ్.. వావిలాల రోడ్.. నలుదిక్కుల రోడ్లు జామ్ అయిపోయాయి. ఆశేశంగా తరలివచ్చిన జనాన్ని చూసి హరీష్‌రావు జోష్‌తో మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇక జీ హుజుర్.. రాజకీయాలకు జనం ఈనెల 30న చరమగీతం పాడబోతున్నారని హరీష్‌రావు అన్నారు. 2021 ఉప ఎన్నికలలో సానుభూతి మాటాలతో.. అబద్దపు ప్రచారాలతో గెలుపొందిన రాజేందర్ రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంవైపు కన్నెత్తి చూడలేదని, తట్టెడు మట్టి పోయలేదని హరీష్‌రావు తీవ్రంగా దుయ్యబట్టారు. ఏడుసార్లు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆధారించి, ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ద్రోహం చేసి, ఢిల్లీ రాజకీయ పార్టీలతో జతకట్టి.. హుజురాబాద్ ప్రజలను విస్మరించి, బై బై చెబుతూ గజ్వేల్‌కు వలసపోయాడని, రెంటికి చెడ్డ నారాయణగా చరిత్రలో మిగిలిపోతాడని హరీష్‌రావు జోస్యం చెప్పారు. కూటిలో రౌతు తీయనోడు.. ఏటిలోని రాయి తీస్తానన్నాడటా.. హుజురాబాద్‌ను ఉద్దరించనోడు.. గజ్వేల్‌ను ఉద్దరిస్తాడటా.. అంటూ హరీష్‌రావు ఎద్దేవ చేసారు. తెలంగాణ ఏర్పడిన రోజు అన్నం కూడా తినబుద్దికాలేదన్న పవన్‌కళ్యాణ్‌తో.. తెలంగాణకు ఒక్కరూపాయి కూడా ఇవ్వనన్న ఆనాటి ముఖ్యమంత్రి, ఇప్పుడు బిజెపి సలహాదారుడు కిరణ్‌కుమార్‌రెడ్డితో ఈటల రాజేందర్ జతకట్టాడని హరీష్‌రావు ప్రశ్నించారు..? కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానికానికి ఇచ్చిన అన్ని హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నేరవేర్చిన ఘనుడని హరీష్‌రావు కొనియాడారు. రేపు మూడోవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న కేసిఆర్ గెలిచిన వెంటనే రైతుబంధు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, కేసిఆర్ భీమా పథకాలను తక్షణంగా అమలు చేస్తామని హరీష్‌రావు హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ గెలిచిన అనంతరమే 400కు గ్యాస్ సిలండర్, ప్రభుత్వ ఆసైన్డ్ భూములను పట్టాభూములుగా మారుస్తామని హరీష్‌రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీ టికెట్లకే దిక్కులేదని, 6 గ్యారెంటీ పథకాలకు దిక్కమేటని హరీష్‌రావు ఎద్దేవ చేసారు. రైతు రుణాలను ఇప్పటి వరకు కేసిఆర్ 14వేల కోట్లు మాఫీ చేసారని, 4వేల కోట్లు మాత్రమే ఎన్నికల అనంతరం చేయబోతున్నట్లు తెలిపారు. ఆ సొమ్ములు మాఫీ చేయకుండా కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఎన్నికల కమీషన్ ఫిర్యాదు చేసారని హరీష్‌రావు పేర్కొన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ వద్ద.. నా వద్ద కొట్లాడే నిధులు తెచ్చుకునే దమ్ము, ధైర్యం కౌశిక్‌రెడ్డికి ఉన్నదని, ఆయన క్రికెట్ ఆటలో ఆల్ రౌండర్ అని, దానితో పాటు నిజజీవితంలో కూడా ప్రజల కష్టసుఖాలను తీర్చడంలో ఆల్‌రౌండర్ అని హరీష్‌రావు అభినందించారు. ఏడు సార్లు గెలిపించిన వ్యక్తి నియోజకవర్గ ప్రజలను నట్టేట ముంచి తన సొంత నియోజకవర్గానికి వెళ్లిపోతున్నాడని అలాంటి వ్యక్తిని ఎలా నమ్ముతారని హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికార దాహంతో, అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారని, చీటికి మాటికి వారు ఢిల్లీ హైకమాండ్ అంటూ ప్రతిదానికి ఢిల్లీకి వెళ్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి హై కమాండ్ ఏవరు లేరని, రాష్ట్ర ప్రజలే కేసిఆర్‌కు హై కమాండ్ అని హరీష్‌రావు స్పష్టం చేసారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద మనస్సుతో ఒక్కసారి కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించండి,. ఆయన, ఆయన భార్య శాలిని మీ వాకిళ్లలో సేవకులుగా పనిచేస్తారని ప్రజలకు హరీష్‌రావు భరోసా ఇచ్చారు. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి నా బాధ్యత అని, ఎన్ని నిధులైన ఇస్తానని హరీష్‌రావు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సారి బిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన వెంటనే డిసెంబర్ 3వ తేది తర్వాత ఇచ్చిన అన్ని హామీలను, పెన్షన్లను రైతుబంధు, రైతుభీమా సొమ్ములు పెంచుతూ జనవరి 1వ తారీఖు నుండి కోటీకి పైగా రేషన్‌కార్డులు ఉన్న కుటుంబాలకు సన్నబియ్యం ఇవ్వబోతున్నామని ప్రజలకు హామీ ఇచ్చారు. కౌశిక్‌రెడ్డిని గెలిపించలంటూ ప్రజలందరికి అభివాదం చేస్తూ, వారి చేత ఒట్టెయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి కౌశిక్‌రెడ్డి, పెద్దిరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వీరి వెంట రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, హుజురాబాద్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, పార్టీ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, 5మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధ్యక్షులతో పాటు వేలాది మంది పాల్గొన్నారు.

## తెలంగాణపై ఆంధ్రోళ్ళ కన్ను పడింది

**- బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటేస్తే ఆంధ్ర పెత్తనమే**

**- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి**

**- ఎన్నికల ప్రచారంలో మంత్రి గంగుల వ్యాఖ్యలు**



**కరీంనగర్, ప్రభాత వార్త :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే కేసిఆర్ చేతులను బలోపేతం చేయాలని తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్, బద్దిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించగా తమ ఓటు కారు గుర్తుకే అంటూ ప్రజలు మద్దతు పలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. ఓటు వేసే ముందు సమైఖ్య పాలనలో జరిగిన అన్యాయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. కరెంటు కోసం, సాగునీటి కోసం కష్టపడ్డ రోజులను గుర్తు చేసుకోఆలని, మరో లబ్ధిదారు చావు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీస స్వయం పాలనలో సమస్యలన్ని పరిష్కారమై ఇప్పుడిప్పుడే మన ముఖాలు తెల్లముఖం అయ్యిందని అన్నారు. సమైఖ్య పాలనలో కరెంటు లేక, సాగు, తాగునీరు లేక అభివృద్ధి కాక అరిగోసపడ్డామని గుర్తుచేశారు. పచ్చని తెలంగాణలో చిచ్చు పెట్టాలని తెలంగాణ వ్యతిరేకులు ఒక్కటై కేసిఆర్‌ను ఓడగొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ఇక్కడి సంపదను దోచుకుని తెలంగాణను గుడ్డి దీపం చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. కేసిఆర్ లేని తెలంగాణ ఊహించుకోలేమని, ఆంధ్రోళ్ళ మాటలు నమ్మి మోసపోతే .. మన నీళ్ళు, నిధులు దోచుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకుందామని ఢిల్లీ పాలకులు,ఆంధ్రోళ్ళ చేతుల్లో తెలంగాణను పెట్టవద్దని, వారి చేతుల్లోకి తెలంగాణ పోతే కుక్కలు చింపిన విస్తరు చేస్తారని అన్నారు. కర్ణాటక ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దని, వారి మాటలు నమ్మి మన పొరగాళ్ళ నోట్లో మన్ను కొట్టొద్దని పిలుపునిచ్చారు. మళ్ళీ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికలప్పుడే కనిపించి ఆ తరువాత కనిపించకుండా పోతారని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటెస్తే ఆంధ్ర పెత్తనమే అని ఆంధ్రోళ్లు తలెంగాణను ఎత్తుకుపోదామని చూస్తున్నారని అన్నారు.

## చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గల స్టాటిక్ సర్వే లెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్టును శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసి సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## పరిశీలించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి, నంది మేడారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మద్ధతు ధర అంశంలో ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967చ 18000425003333 నందుల సంప్రదించాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని, రైతులు తమ పంటకు మద్ధతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు, రాళ్లు లేకుండా శుభ్ర పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులున్నారు.

## వేములవాడ బిజెపిలో వీడిన ఉత్కంఠ

**- బిజెపి అభ్యర్థిగా వికాస్ రావు**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ బిజెపిలో ఉత్కంఠ వీడింది. నియోజక వర్గ బిజెపి అభ్యర్థిగా చెన్నమనేని వికాస్‌కు శుక్రవారం బిఫామ్ ఇచ్చారు. శుక్రవారం రోజున వికాస్ నామినేషన్ దాఖలు చేశారు.

**తుల ఉమకు టికెట్... వికాస్ రావుకు బిఫామ్..:** అసెంబ్లీ అభ్యర్థులుగా గత కొద్ది రోజులుగా ఎవరికి వారే అభ్యర్థులు ప్రకటించుకుంటూ పార్టీలో కొనసాగారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత పార్టీల అభ్యర్థులను ప్రకటిస్తూ జాబితాలను అంచలవారీగా విడుదల చేశారు. అయితే మొదటి రెండు జాబితాలలో వేములవాడ అభ్యర్థి ఎవరు అనేది సస్పెన్స్ కొనసాగింది. మూడో జాబితాలో తుల ఉమ టికెట్ దక్కించుకుంది. ఆమెకు బిజెపి టికెట్ వచ్చినప్పటి నుంచి పార్టీ క్యాడర్ ఎవరు సహకరించలేదు. మొదటి నుంచి బిజెపి టికెట్ తనకే అంటున్న వికాస్ వేములవాడ టికెట్‌లో మార్పు ఉంటుందని తర్వాత వచ్చే జాబితాలో తన పేరు ఉంటుందని చెప్పుకొచ్చారు. నామినేషన్లు మొదలైనప్పటి నుంచి చివరి రోజు వరకు ఏ జాబితాలో కూడా వికాస్‌కు చోటు దక్కలేదు. దీంతో చివరి రోజున తులా ఉమా వేలాది మందితో ర్యాలీగా తరలి వచ్చి నామినేషన్ వేశారు. ఉమా నామినేషన్ వేసిన కొద్ది నిమిషాల్లోనే చెన్నమనేని వికాస్‌కు బిఫామ్ ఇవ్వడంతో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. సమాచారం అందుకున్న తుల ఉమ మీడియా ముఖంగా మాట్లాడుతూ కంట తడి పెట్టుకుంది. బిజెపిలో టికెట్ మార్పుతో ఒకసారిగా రాజకీయం వేడెక్కింది.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసిటిలు, పోలీస్ బలగాలతో నిరంతరం గస్తీ

**- ఎన్నికల పరిశీలకురాలు వినిత సాహు**

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** సిరిసిల్ల వేములవాడ స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూటర్ అండ్ రిసెప్షన్ కేంద్రల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా సిసి కెమెరాల నీడలో కేంద్ర, జిల్లా బలగాలతో పకడ్బంది నిఘా ఏర్పాటు చేయడ జరిగిందని ఎన్నికల పరిశీకురాలు వినిత సాహు అన్నారు. శుక్రవారం జిల్లాలో వేములవాడ సిరిసిల్ల స్ట్రాంగ్ రూమ్‌లను ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసుకోనేలా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎన్నికల ప్రకియా సజావుగా సాగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. భద్రత, బందోబస్తు ఏర్పాట్లును ఎస్పి వివరించారు.ఎన్నికల ఫిర్యాదులను మొబైల్ నెంబర్ 8121258834 ఫోన్ చేయవచ్చు అని ఎన్నికల అధికారికి వివరించారు.వీరి వెంట అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు ఉదయ్ రెడ్డి, నాగ్రేందర చారి అర్ఎస్ఐ జునైద్ ఉన్నారు.

